నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి

ఆదివారం 06-10-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 159 రూ॥ 6.00

# “చేనేత సొమ్ములో ”... చేతి వాటం”..ఎపిసోడ్-3




## మా మేడమ్ చెప్పిందే వేదం...

# చేసిందే శాసనం !?

## టెస్కోలో అవినీతిని నాన్చుతారా..!తేల్చుతారా?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



## మా మేడమ్‌ను ప్రశ్నించే లెవలా?

## కేటీఆర్ చేసిన సవాలుకు స్పందన లేదా?

## సీనియర్ ఐఏఎస్‌ల మీద టెస్కో ఉద్యోగుల బూతు పురాణం?





## రేవంత్” పై కేటిఆర్ సవాల్ విసిరినా శాఖలో చలనం లేదు



## ●టెస్కోలో కమిషనర్ కు ఎదురు లేదు! మంత్రి తుమ్మల మాటకు విలువ లేదు!?

### ●ప్రజా ప్రభుత్వంలో ఎవరి మాటకు విలువ ఉన్నట్టు●ఐఏఎస్ అధికారులను కూడా తిట్టేంత ధైర్యం ఎందుకొచ్చింది?

♦మా మేడమ్ మళ్ళీ వచ్చినందుకు కొండంత బలం వచ్చిందని ఐఏఎస్‌లను తిడుతున్నదెవరు?

♦వాళ్లో అధికారులా? మా మేడమ్ ముందు ఎందుకూ పనికిరారు?

♦ఐఎఎస్‌లు జయేష్ రంజన్, అలుగు వర్షిణిల మీద నోరు పారేసుకుంటున్న ఉద్యోగులు?

♦రాయకూడని బాషలో తిట్టిపోస్తున్నారు? ♦ఎంక్వైరీ పేరుతో లేనిపోని అపోహలు సృష్టించారు?

♦మా మేడమ్‌తో పెట్టుకుంటే ఎక్కడుంటారో ఆ అధికారికి ఇప్పటికే అర్థమైవుంటుంది?

♦టెస్కోలో అంతా సవ్యంగానే జరిగింది? అపోహలన్నీ అల్లిన కట్టుకథలే! ఇదీ ఇప్పటి టెస్కో కమీషనర్ అనుచర ఉద్యోగుల మాట!

♦మరి కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ చెబుతున్న మాటలు అవాస్తవమా?

♦మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఎందుకు ఏర్పాటు చేసినట్లు?

♦టెస్కోలో అవినీతి గురించి మంత్రి మాట్లాడిందెందుకు?

♦బాధ్యత కలిగిన మంత్రి తుమ్మల మాటలు అబద్దాలని ఉద్యోగులు తేల్చేస్తున్నారా?

♦అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాటలకు విలువ లేదా?

♦నిండు సభలో టెస్కో అవినీతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిజం కాదా?

♦అవినీతి జరిగిందన్న తర్వాత కూడా లెక్కలు తేలకుండా బకాయిలు ఎలా చెల్లించారు?

♦గతంలో సరుకు రవాణా చేసిన ముగ్గురికి మూడు కోట్లు ఎందుకు చెల్లించారు?

♦కొత్త వారికి 20 శాతం మాత్రమే చెల్లింపులే చేశారు.

♦తప్పులు దొర్లిన ఆరోపణలున్న ట్రాన్స్‌పోర్ట్ లకు పూర్తి బిల్లులు ఇచ్చేశారు.

♦కళావతికి నాలుగు నెలల జీతం ఇవ్వకుండా వేధిస్తున్నారు!

♦జీతం కోసం నా దగ్గరకు రావొద్దని సాక్షాత్తు కమీషనరే కళావతికి చెబుతున్నారు.

♦ఎవడు ట్రాన్స్‌ఫర్ చేశాడో వాడినడుక్కో అంటున్నారు?

♦**నేటిధాత్రి పత్రికపై ఉద్యోగుల చిందులు!**

♦**మా మేడమ్ తలుచుకుంటే ఏదైనా చేస్తారు?**

♦**ఇప్పటికైనా రాతలు మానుకుంటే మంచిది! లేకుంటే అంతు చూస్తామని ఉద్యోగుల ముందు పేలుతున్న కమీషనర్ అనుచరులు!**

♦ప్రభుత్వమే మాది...మమ్మల్ని కదిలించేవారు లేరు?

♦**“సిఎం రేవంత్ రెడ్డే” సైలెంట్‌గా ఉన్నారు?**

♦“నేటిధాత్రి” ఒక లెక్కనా? అంటూ హూంకరింపులు!

**అక్రమార్కుల బెదిరింపులకు నేటిధాత్రి భయపడదు.. ఇదిగో ఆధారాలు...ఇంకా ఎన్ని ఆధారాలు కావాలో చెప్పండి**

12లో





నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

ఆదివారం 06-10-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 159 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్


# "ప్రోయాక్టివ్"దిశగా తెలంగాణ రాజకీయాలు




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- దూకుడు, వేగంతో ఊపిరి సలపని ప్రత్యర్థులు
- ధైర్యంతో ముందడుగేస్తే అంతా సానుకూలమే
- కలను సాకారం చేసేదే నాయకత్వ సామర్థ్యం
- ఆ దిశగా అడుగులేస్తున్న రేవంత్
- అధిష్టానం అనుకూలమే








# తెలంగాణ రాజకీయాల దిశను మార్చిన రేవంత్

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో రాష్ట్రాన్ని కంచుకోటలా భావించి ఏకఛత్రాధిపత్యంగా పాలిస్తు న్న కె.సి.ఆర్‌ను, దూకుడు స్వభావం, అలుపెరుగని, వెరవని మనస్తత్వంతో, ఒంటిచేత్తో ఢీకొని మట్టికరిపించి, కాంగ్రెస్‌కు అధికారంలోకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు. విద్యార్థి రాజకీయాల్లో ఎ.బి.వి.పి తరపున పనిచేసిన రేవంత్‌కు సహజంగానే అలవడిన వాక్పటిమ, విశ్లేషణా సామర్థ్యం కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో ఎంతో ఉపయోగపడ్డాయి. 'మార్పుయాత్ర' పేరుతో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ప్రజల్లోకి వెళ్లడం ఆయన నాయకత్వ పటిమను మరింత పదును తేల్చింది. నిజం చెప్పాలంటే తెలుగు రా ష్ట్రాల్లో పాదయాత్రలకున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. నాడు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఆయన తనయుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, తర్వాత చంద్రబాబునాయుడు, ఇప్పుడు రేవంత్ రెడ్డిలను అధికార సోపానాలను అధిరోహింపజేసింది ఈ పాదయాత్రలే!

ఈ ప్రభుత్వం ఆర్నెల్లకు మించి వుండదని, అంతర్గత కుమ్ములాటలే ప్రభుత్వాన్ని కుప్పకూలు స్తాయన్న కె.సి.ఆర్. లేదా కె.టి.ఆర్‌ల ధీమాను రేవంత్ వమ్ము చేయగలి గారు. అంతేకాదు ప్రస్తుతం పార్టీలో తనమాటే చెల్లుబాటయ్యేవిధంగా, తనకు వ్యతిరేకంగా ఎవరూ కన్నెత్తి చూడలేని స్థాయికి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఈ కారణంగానే హైడ్రా ఏర్పాటు, మూసీ ప్రక్షాళన ప్రక్రియల ద్వారా అక్రమ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపు తున్నా ఏ నాయకుడూ పెదవి విప్పడంలేదు. ఒకరకంగా చెప్పాలంటే ఉద్యమ రాజకీయాలనుంచి తెలంగాణను ప్రోయాక్టివ్ రాజకీయాలవైపుకు మరల్చిన ఘనత రేవంత్‌దే. ప్రత్యర్థులు తేరుకునే లోపే ఎప్పటికప్పుడు రాజకీయ శైలిని వేగంగా మారుస్తూ ఎవరికీ అర్థంకాని రీతిలో తన లక్ష్య సాధనకోసం ముందుకు దూసుకెళ్లడమే ప్రోయాక్టివ్ రాజకీయం. ఈ వినూత్న దూకుడు శైలిని అర్థం చేసుకోవడానికి సంప్రదా య రాజకీయవాదులకు చాలా కాలం పట్టవచ్చు లేదా ఎదుర్కొనేందుకు తగిన సామర్థ్యాన్ని సంతరించుకోలేకపోవచ్చు.

తెలంగాణ రాష్ట్రసాధన దన్నుతో కె.సి.ఆర్. ఎంతో ధీమాగా ప్రత్యర్థులను అదుపులో ఉంచగలి గారు. కానీ 1956 నుంచి 2014 వరకు మధ్యకాలంలో ఆంధ్ర, తెలంగాణ ప్రజల సంస్కృతీ సంప్రదాయాలు మమేకమైన స్థితిలో, ఉద్యమ ప్రభావం లేదా ప్రత్యేక రాష్ట్ర వాదాలు చిరకాలం మనగలగడం కష్టం. కె.సి.ఆర్.వంటి తలపండిన నాయకుడికి ఇవి తెలియకపోవు.

కానీ తనరాజకీయ శైలిని మార్చుకో వడానికి అవసరమైన వేగాన్ని ఆయన అందు కోలేకపోవడమే పార్టీ ఓటమికి ప్రధాన కారణం. అవినీతి, ఆక్రమాల ఆరోపణలు, ప్రజల్లో వ్యతిరేకత వంటికి ఎంతటి నాయకుడికైనా సహజం. కానీ సమయానుకూలంగా వేగంగా రాజకీయ గతిని మార్చే సామర్థ్యమున్న నాయకులే నేడు విజయం సాధిస్తారనడానికి రేవంత్ గొప్ప ఉదాహరణ. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని బహుశా చాలామంది ఊహించి వుండరు. తిరుగులేని నా యకుడిగా చలామణి అవుతున్న కె.సి.ఆర్.ను ఎదుర్కొని, అంపశయ్యపై ఉన్న పార్టీని అధికారంలోకి తేవడం అంత తేలికైన విషయం కాదు.

## సాహసంలోనే సానుకూలత

నిజం చెప్పాంటే గత కాంగ్రెస్, తెలుగుదేశం, బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలలో విచ్చలవిడి గా చోటుచేసుకున్న ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకోవడం, ఎటువంటి శషభిషల కు తావులేకుండా, పర్యవసానా లను పట్టించుకోకుండా తక్షణమే దాన్ని అమల్లోకి తీసుకురావడ మనేది తెలంగాణలో రేవంత్ అనుసరిస్తున్న సరికొత్త రాజకీయ శైలి. రేవంత్ స్థానంలో మరే ఇతర నాయకుడున్నా ఇంతటి సాహసం చేయడం సాధ్యమయ్యేది కాదు. ఎందుకంటే ఆలోచనా దశలోనే లక్ష అడ్డంకులు ఎదురుగ్గా ప్రతక్ష్యమవుతాయి! అంతెందుకు తనకు తిరుగులేదనుకున్న కె.సి.ఆర్. దీన్ని అమలు చేయగలిగారా? శరవేగంగా రాజకీయ పావులు తిప్పడం ద్వారా ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వకుండా దూకుడుగా దూసుకెళితే, అడ్డంకులను నిలువరించవచ్చుననేది ప్ర స్తుతం హైడ్రా, మూసీ ప్రక్షాళన విషయంలో కంటికి కనిపిస్తున్న వాస్తవాలు. దివంగత ముఖ్య మంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, కె.వి.పి. రామచంద్రరావుకు కూడా మూసీ నదీ తీరంలో ఒక ఫామ్ హౌజ్ ఉంది. దీని తొలగింపుపై వెల్లువెత్తుతున్న సందేహాలకు తెరవేస్తూ, రామచంద్రరావు తనకు ఎటువంటి మినహాయింపు వద్దని, కాంగ్రెస్ నేతను కనుక ప్రత్యేకంగా చూడవద్దని, సాధారణ ప్రజలపట్ల ఏవిధంగా వ్యవహరిస్తారో అదేవిధంగా ముందుకెళ్ల మంటూ రేవంత్‌కు లేఖ రాయడం ఇందుకు గొప్ప ఉదాహరణ. అంతేకాదు తనది అక్రమ నిర్మాణమని తేలితే, సొంతఖర్చుతోనే కూల్చివేస్తానని ఆయన పేర్కొనడం విశేషం! చేసే పనిలో నిజాయతీ ఉన్నప్పుడు, అడ్డంకులు వాటికవే తొలగిపోతాయనడానికి ఇంతకు మించిన ఉదాహరణ చెప్పాల్సిన అవసరంలేదు.

## అడ్డుచెప్పని అధిష్టానం

ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం కూడా తనకు అడ్డు చెప్పలేని స్థితిని రేవంత్ కల్పించుకోగలిగారు. ఇన్ని సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రలో లౌక్యం తప్ప దూకుడు రాజకీయాలు నడిపిన నాయకు డు లేడు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బుల్డోజర్ల ప్రయోగానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కాం గ్రెస్, అవే బుల్డోజర్లను ప్రయోగిస్తున్న రేవంత్‌ను అడ్డుకోలేకపోతున్నది.

ఆయన అనుసరించే రాజకీయంలోని వేగానికి ప్రభుత్వాలనే శాసించే స్థాయి వున్న ఆర్థిక దిగ్గజాలు సైతం ప్రస్తుతం డిఫెన్స్‌లో పడిపోవడం గమనార్హం. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత కుమ్ములాటలు, మైనారిటీల విపరీత బుజ్జగింపులు, అవినీతి ఆరోపణలతో కునారిల్లుతోంది. ఆ పరిస్థితి ప్రస్తుతం తెలంగాణలో లేదు. ఈ సహజ సంస్కృతి మళ్లీ ఎప్పుడు జడలు విప్పుతుందో చెప్పలేం. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి స్టార్ కాంపెయిర్‌గా రేవంత్ సేవలు అత్యంత అవసరం. మ హారాష్ట్రలో బహుశా వచ్చే నవంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు రేవంత్‌కు ప్రస్తుత స్వేచ్ఛను ఇచ్చే అవ కాశముందు నుకున్నా, ఆయన స్థానాన్ని భర్తీచేసే నాయకుడు కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఎవరూ లేరన్న సత్యం తెలియనంత దుస్థితిలో కాంగ్రెస్ అధిష్టానం వుండదు. మల్లు భట్టి విక్ర మార్క, శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి సోదరులు వంటి నాయకులు తాము ఉద్దండులమని చెప్పుకు న్నా వారి ప్రభావం పరిమితమే. ఛరిష్మా లేదా పార్టీని ఏకతాటిపై నడిపి విజయపథానికి చేర్చే స్థాయికి చేరుకోవాలంటే వారు రేవంత్‌కు మించిన వేగంతో రాజకీయ పావులు కదిపే స్థాయికి చేరుకోవాలి. అదెంతవరకు సాధ్యమో వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

ఎందుకంటే వీరిలో శ్రీనివాసరెడ్డి మినహా మిగతావారు సంప్రదాయ రాజకీయాలకు బాగా అలవాటుప డినవారు. లోక్‌సభలో కాంగ్రెస్‌కు నువ్వా నేనా అన్న స్థాయిలో పోటీ ఇచ్చిన భాజపా కూడా రేవంత్‌కు మద్దతుగా ఉన్నదనే భావించాలి. ఎందుకంటే రేవంత్ చర్యలపై భాజపా మౌనం పాటిస్తోందంటే, అర్థాంగీకారమనే అనుకోక తప్పదు.

## సామర్థ్యమే ప్లస్ పాయింట్

ఒక నాయకుడి సామర్థ్యం కల అనుకున్నదాన్ని నిజం చేయడంలో, అసాధ్యాన్ని సుసాధ్యం చేయడంలో అందరికీ వెల్లడవుతుంది. కల అనుకున్న కాంగ్రెస్ అధికారం ఇప్పుడు వాస్తవం. దు స్సాధ్యమనుకున్న అక్రమణల తొ లగింపు ఆచరణలోకి రావడం...ఈ రెండూ రేవంత్‌కు ప్లస్ పాయింట్లే. చట్టబద్ధమైన రీతిలో కఠినంగా ముందుకెళుతున్నప్పుడు కోర్టులు కూడా ప్రశ్నించలేవు. ప్రజల ఆమోదం కూడా లభిస్తుంది.



ప్రధాని నరేంద్రమోదీ నోట్ల రద్దు ప్రకటించినప్పుడు విమర్శలకు దిగినవారంతా నల్లధనం పోగేసు కున్నవారే. నిజానికి ప్రజలు ముక్తకంఠంతో ఆయనకు మద్దతు పలికారు. ఇందుకు తాము కష్టపడ్డా, దీన్నొక మంచిపనిగా గుర్తించి అండగా నిలిచారు. ప్రస్తుతం హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది, కోర్టుల గడపలు తొక్కుతున్నది అక్రమ నిర్మాణాలు చేపట్టిన బడా వ్యక్తులే.

## విపక్షంలో ఉన్నప్పుడూ...

కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే కాదు విపక్షంలో ఉన్నప్పుడు కూడా రేవంత్ తన నాయకత్వ లక్షణాలను, చొరవగా ముందుకెళ్లే వ్యవహార శైలిని ప్రదర్శించిన సందర్భాలున్నాయి. 2009లో ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై దాడులు జరిగినప్పుడు తెలుగుదేశం పార్టీ తరపున రేవంత్ రెడ్డి, నామా నాగేశ్వరరావులు మెల్‌బోర్న్‌లో పర్యటించి భారతీయ విద్యార్థులను క లుసుకున్నారు. అప్పట్లో రేవంత్ అక్కడి ప్రజా రవాణా వ్యవస్థలోనే ప్రయాణించి వివిధ ఆసుప త్రుల్లో చికిత్స పొందుతున్న భారతీయ విద్యార్థులను కలుసుకొని ధైర్యం చెప్పిన సంగతి బహు శా చాలా కొద్దిమందికి మాత్రమే గుర్తుండి వుంటుంది. అక్కడి భారతీయ విద్యార్థులో ముచ్చటించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తెచ్చిన ఘనత కూడా రేవంత్‌దే! ఆయన విక్టోరియా పార్ల మెంట్ (ఆస్ట్రేలియా పార్లమెంట్)ను సందర్శించి అక్కడి విపక్షనేత టెడ్ బైల్లియును, అక్కడి మినిస్టీరియల్ అడ్వయిజర్ నితిన్ గుప్తాను కలుసుకొని భారతీయ విద్యార్థులపై మెల్బోర్న్‌లో జరిగిన దాడులను వారి దృష్టికి తీసుకొచ్చి తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. కార్యసాధకుడు కష్టనష్టాలను గణించడు....మీనమేషాలు లెక్కించేవాడు ఏదీ సాధించలేడు. దూసుకెళ్లే లక్షణం ఉన్న ప్రతి నాయకుడు ఉన్నత శిఖరాలు అధిరోహించడం తథ్యం.




రిపోర్టర్లు కావలెను

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో "స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999




నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY





ఆదివారం 06-10-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 159 రూ॥ 6.00




# మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ

### మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ముంబై,నేటిధాత్రి:**
ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్యవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావ్ మహారాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్ – కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెడుతాం



- రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దాం అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దాం : సీఎం
- పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తాం: సీఎం రేవంత్
- ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారు
- చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారు : సీఎం
- మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి?
- ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు సీఎం రేవంత్.
- హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలి అదే మాలక్ష్యం
- మూసీ నిర్వాసితులపై సీఎం రేవంత్ కీలక ప్రకటన..

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మూసి నిర్వాసితులను ఆదుకునే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాదలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు సీఎం. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొద్దని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు.
శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు.
హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు సీఎం రేవంత్. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు.
ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు.
బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదామన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా? 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు.
పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

### కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రియాక్షన్..

కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం.

### వివేక్‌కు మంత్రి పదవి..?

ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లికార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.



# హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ విడుదల

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.

# తెలంగాణలో మూడురోజులు వర్షాలు

### హైదరాబాద్ సహా 15 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపింది.



# రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

- పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం
- రైతులను మోసం చేసి ఆగం పట్టించారు
- మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు
- కందుకు రైతు ధర్నాలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

**రంగారెడ్డి,నేటిధాత్రి:**
దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిందు. ఇక ఆగుతలేదు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో
చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీ ళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷–లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు.



# వీఐపి సంస్కృతి తగ్గాలి



- విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి
- తిరుమల పవిత్రత పెంచి..నమ్మకం కలిగించాలి
- ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి
- భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు చేయాలి
- కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి
- భక్తుల ఫిర్యాదులు, అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- తిరుమల అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**తిరుమల,నేటిధాత్రి:**
తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి చెప్పారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని కోరారు. ఉత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలి. నీటి కోసం ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలి. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే ఐదేళ్లకు ప్రణాళికతో పనిచేయాలి. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల ఏంటని అధికారులను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ



06-10-2024 ఆదివారం

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన కొమ్ము రమేష్ యాదవ్

**నెక్కొండ, నేటిధాత్రి:**
దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజా కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నర్సంపేట మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. మూడో రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమేగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కొమ్ము రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని దుర్గామాత



దేవిని వేడుకున్నట్లు తెలిపారు.

# గురుకుల పాఠశాలలను ప్రపంచానికి చాటాలన్నదే నా కోరిక

- గుగులోతు దీపిక ➢68వ యస్ జీ ఎఫ్ ఐ జాతీయస్థాయి జూడో పోటీలు.
- కాంస్య పతకం సాధించిన తెలంగాణ క్రీడాకారిని
- కోచ్‌ని అభినందించిన హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డా.వాసంతి
- తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రపంచానికి చాటాలి.
- జూడో క్రీడాకారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.
- కోచ్ నాగరాజు చొరవతో జాతీయ స్థాయిలో పథకం.

**కాశిబుగ్గ, నేటిధాత్రి :**
గుజరాత్ రాష్ట్రంలోని మైసనా ప్రాంతంలో జరిగిన 68వ పాఠశాల (యస్ జీ ఎఫ్ ఐ) జాతీయ స్థాయి అండర్ 14సం..ల బాలబాలికల జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మడికొండలో 8వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారిని 23 కిలోల విభాగంలో జాతీయ స్థాయి పోటీలలో వరుసగా నాలుగు మ్యాచ్ లు గెలుపొంది,రాజస్థాన్ క్రీడాకారిణితో ఐదోవ మ్యాచ్ లో ఓటమిపాలై,కాంస్య పతాకం కోసం హర్యానా క్రీడాకారిణితో హోరా హోరీగా జరిగిన మ్యాచ్‌లో గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికి గుగులోతు దీపిక 23కిలోల విభాగంలో కాంస్య పతకం (బ్రోన్జ్ మెడల్) సాధించడం జరిగింది.పథకం సాధించిన క్రీడాకారిని మరియు కోచ్ నాయకపు నాగరాజు లను హనుమకొండ జిల్లా విద్యశాఖ అధికారి డా.. వాసంతి, ఫోన్ చేసి అభినందించారు. భారత జూడో సమైక్య కోశాధికారి బైరబోయిన కైలాష్ యాదవ్,హన్మకొండ జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి దస్రు నాయక్,హన్మకొండ జిల్లా వ్యాయమ ఉపాధ్యా సంఘం అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మడికొండ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, పీడీ



జి.పద్మా, పి ఈ టీ సరిత మరియు తెలంగాణ జూడో సంఘం సభ్యులు దుపాకి సంతోష్ కుమార్, కోచ్ లు, జూడో సీనియర్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు ఫోన్ ద్వారా క్రీడాకారులకు మరియు కోచ్ నాయకపు నాగరాజు కు అభినందనలు ఆశీస్సులు అందజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఆట పాటలతో సంబరాలు చేసుకున్న ఉపాధ్యాయురాళ్లు**

**పరకాల, నేటిధాత్రి:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు బంతి చామంతి గునుగు సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంక







రించి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్‌కి సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిగా బతుకమ్మ పండుగ అని తెలిపారు తెలంగాణ పండుగ మనిషికి మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినదని కావున మన సాంప్రదాయాలు ముందుతరంకు తెలియాలంటే కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సర్దార్, అధ్యాపకులు మాధవి లత,పద్మ,రమాదేవి,తిరుమల, జ్యోతి, భవాని,మైపాల్ రెడ్డి, కృష్ణమోహన్,వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ప్రసాద్,వీర్య చేరాలు, జగన్ నాయక్,రాజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఆటపాటలతో చిందులేసిన విద్యార్థులు**





**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లకా నపర్తి గ్రామంలో నాగార్జున పాఠశాలలో ఘనంగా జరిగిన బతుకమ్మ సంబరాలు. ఈ సంబరాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి బతుకమ్మను పేర్చి ఆటలు వారి అనంతరం పాటల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో ప్రథమ బహుమతి చెప్పబోయిన సిరి ద్వితీయ బహుమతి పల్లెబోఇన అశ్విత తృతీయ బహుమతి పరుపాటి తన్మయ గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గుర్రం అశోక్ ప్రిన్సిపాల్ వినీష్ ఉపాధ్యాయులు రమేష్ రజినీ శైలజ మానస నాలీ కోమల వనజ పేరెంట్స్ పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం చేసిన బాల్యమిత్రులు

**పర్వతగిరి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో ఏడవ తరగతి 1997 బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రుడు అలుగునూరి రాజు యొక్క తండ్రి సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాల్యమిత్రుని కుటుంబాన్ని పరామర్శించి, 8200 ఆర్థిక సాయం అందించి, మేమున్నామని మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పార్క్ మార్టును ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**నెక్కొండ, నేటిధాత్రి:**
మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి కూడలి సమీపంలో డాక్టర్ కొంకాల సాంబయ్య మరియు సతీష్ ఏర్పాటు చేసిన స్పార్క్ మార్ట్ జనరల్ స్టోర్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం కమిటీ చైర్మన్ సుధాకర్



రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, సాయి కృష్ణ, సింగం ప్రశాంత్, షబ్బీర్, అన్వర్, రావుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్వినోఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సీబీఐటి మధ్య అవగాహన ఒప్పందం

**డెస్క్, నేటిధాత్రి :**
క్వినోఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్వేర్ కంపెనీ మరియు హైదరాబాదులోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య శుక్రవారం ఎంఓయు అధికారికంగా కుదుర్చుకొని సంతకాలు చేశారు. అధికారికంగా జరిగిన ఈ కార్యక్రమంలో క్యూ ఇన్ఫోసిస్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ చీఫ్ సైంటిస్ట్, డాక్టర్ మహేశ్వరరావు వల్లూరి, సిబిఐటి కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలు మరియు ఆవిష్క



రణలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఒప్పందం ఉందని సిబిఐటి మేనేజ్మెంట్ తెలిపారు. ఈ భాగస్వామ్యం సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, నైపుణ్య అభివృద్ధి పని వర్గాలు మరియు ఉద్యమిత్వ మద్దతుపై కేంద్రీకరిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, ఈరోజు వేగంగా మారుతున్న సాంకేతిక దృశ్యంలో ఉన్నతమైన జ్ఞానం మరియు సాధనాలతో విద్యార్థులు మరియు నిపుణులను సన్నద్ధం చేయడానికి క్యూ ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పనిచేస్తుందని తెలిపారు.

## ఘనంగా కార్మిక నేత వెంకటస్వామి జయంతి వేడుకలు



**తొర్రూర్ (డివిజన్), నేటిధాత్రి:**
కార్మికుల ఆశాజ్యోతి పోరాటమే ఊపిరిగా కార్మికులకు బాసటగా నిలిచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిలిచిన దివంగత నేత పెద్దపెల్లి మాజీ ఎంపీ వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దారు శ్రీనివాస్ గారు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన ఏకైక వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నర్సయ్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీర్ గారు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయండి

**పోలీస్ కమిషనర్ ను కలిసిన కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి.**

**కాశిబుగ్గ, నేటిధాత్రి:**
దసరా ఉత్సవాల సందర్భంగా కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు ధూపం సంపత్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ అంబటి కిషోర్ జాను కలిసి వినతి పత్రం అందజేశారు. గత 30 సంవత్సరాలుగా కాశిబుగ్గ చిన్న వడ్డేపల్లి చెరువు(పద్మా నగర్) వద్ద నిర్వహిస్తున్న దసరా వేడుకలు, రావణాసురవధ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా అదే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ సమితి తెలియజేశారు. ఈ రావణాసురవద ఉత్సవానికి వరంగల్ శాసనసభ్యులు మంత్రివర్యులు కొండా సురేఖ మరియు పార్లమెంటు సభ్యులు కడియం కావ్య తో పాటు నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామి రెడ్డి, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, బండ



ప్రకాష్, మరియు అనేక మంది ప్రజా ప్రతినిధులు తోపాటు ఈ ఉత్సవాలను తిలకించడానికి సుమారు లక్ష మంది ప్రజానీకం హాజరవుతారని తెలిపారు. కావున ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందిచే తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిషనర్ ను ఉత్సవ సమితి కోరడమైనది. కమిషనర్ ను కలిసిన వారిలో ఉత్సవ సమితి కన్వీనర్ బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, గుల్లపల్లి రాజ్ కుమార్, సిలువేరు శ్రీనివాస్, గోరంటల మనోహర్, సిద్ధోజు శ్రీనివాస్,వేముల నాగరాజు, సిలివేరు థామస్, ఓం ప్రకాష్ కొలారియా, రామా యాదగిరి, క్యాతం రంజిత్, కేతిరి రాజశేఖర్, సిందం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు

**పోలీసులు గుడుంబా స్థావరాల పై దాడులు**

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం ,సూర్య నాయక్ తండా,గ్రామాల్లో పరకాల పరిధిలోని పోలీసులు గుడుంబా స్థావరాలు పై దాడులుచేశారు ఈ దాడుల్లో భాగంగా గుడుంబా స్థావరాల లో 1500 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. 35 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు దగ్గర నాలుగు కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్లం స్వాధీనం చేసుకున్న వ్యక్తులు బానోతు శోభన్,





మాలోతు రాజేందర్ గంగిరేనిగూడెం గ్రామం, అలాగే జారుపుల లచ్చు, మమత లావుడియా జమలా, శ్రీనివాస్, మాలోతు రాజు సూర్య నాయక్ తండా గ్రామానికి చెందినవారు. వీరిపై కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో ఏసిపి అంబటి కిషోర్, పరకాల సీఐ క్రాంతి, ఆత్మకూరు సిఐ సంతోష్, శాయంపేట సిఐ రంజిత్ కుమార్, ఎక్సైజ్ సిఐ తాతాజీ, రమేష్ చంద్ర సబ్ డివిజన్ ఎస్సై లు నలుగురు తోపాటు 45 మంది పోలీసులు పాల్గొన్నారు.

## చుట్టుపక్కల తండాలో పర్యటించిన జాటోతు శ్రీనివాస్ నాయక్

**పర్వతగిరి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఏబి తండాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పర్యటించారు. చుట్టుపక్కల తండా లకు రోడ్ల మరమ్మతులు కొత్త సీసీ రోడ్లు ఎక్కడెక్కడ వేయాలో అడిగితెలుసుకున్నారు. రెండు మూడు రోజుల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో మాట్లాడి సమస్యలు వివరిస్తా అని అన్నారు. అతి తొందరలోనే పనులు మొదలయ్యేలా కృషి చేస్తానని తండా వాసులకు చెప్పారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందించే దిశగా



అడుగులు వేస్తామని ప్రతిపక్షాల కుట్ర పూరిత విమర్శలకు తిప్పి కొడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సోమారం ఎక్స్ ఎంపీటీసీ ఎస్.కె మహ్మద్ అలీ, తండా అధ్యక్షులు మాలోత్ రవి, మాలోత్ శ్రీనివాస్, రాజేందర్ మరియు తండా నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుపై మాజీ సీఎం కేసీఆర్ మౌనం వీడాలి

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైసా ఉపేందర్**

**పరకాల, నేటిధాత్రి :**
ఎస్సీ వర్గీకరణ అమలుపై మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ మౌనం వీడాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యస్.సి.వర్గీకరణ అమలులో తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు 12% రిజర్వేషన్ అమలు కొరకు మరియు జిల్లాలను యూనిట్‌గా తీసుకొని యస్.సి. వర్గీకరణ చేసే విదానంలో ప్రతిపక్ష నేత,మాజీ ముఖ్యమంత్రి కె.చెంద్రశేఖర్ రావు మోనం వీడి,యస్.సి.వర్గీకరణపై మాట్లాడాలని కోరారు.త్వరలో యస్.సి.వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగే విధంగా కృషి చేయటానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుస్తామని తెలిపారు. రాష్ట్రంలోని మాదిగ సంఘాల నాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు



వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘంలో ముగ్గురికి చోటు

**నెక్కొండ, నేటిధాత్రి:**
వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘంలో నెక్కొండ మండలం నుండి ముగ్గురికి చోటు కల్పించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం. ముగ్గురిలో మారం రాము , గోరంటల వెంకటనారాయణ,దేసు లక్ష్మణ్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో అవకాశం కల్పించిన జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు వంగేటి అశోక్ ,గంధ శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ







ముగ్గురు ఈనెల ఆరో తారీకు ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా కేంద్రంలోని హంటర్ రోడ్ లోగల గోల్డెన్ గార్డెన్స్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కమిటీ నుండి విరికి ఆదేశాలు అందినాయి. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం మా వంతుగా కృషి చేస్తామని మారం రాము, గోరంట్ల వెంకటనారాయణ, దేసు లక్ష్మణ్‌లు అన్నారు.

## వడివడిగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో వడివడిగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ జిల్లా బీజేపీ సభ్యత్వ ప్రభారి జన్నే మొగిలి, బిజెపి మండల అధ్యక్షుడు గడ్డం రమేష్ ఆధ్వర్యంలలో సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ముఖ్య అతిథి మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, మధ్యత రగతి అని తేడా లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ దేశాన్ని ఒక అగ్రగామిగా ఇస్తున్నటువంటి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మద్దతు గా ప్రతి ఒక్క భారతీయుడు భారతీయ జనతా పార్టీకి మద్దతు



8800002024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు ఇవ్వాలని తద్వారా మన దేశాన్ని ధర్మాన్ని కాపాడుకోవచ్చని మన దేశంలో కొన్ని శక్తులు దేశాన్ని ముక్కలుగా విభజించాలని చూస్తున్నాయని అవి గమనించి మనం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడు పైన ఉన్నదని అందరూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతు ఇచ్చి అభివృద్ధిని చేసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ మోత్కూరు సత్యనారాయణ కొత్తపెల్లి శ్రీకాంత్ బూత్ అధ్యక్షులు మేకల సుమన్ భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళాబృందం ఆధ్వర్యంలో జానపద కళాకారుడికి చేయూత



**పర్వతగిరి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, సోమవారం గ్రామానికి చెందిన జానపద కళాకారుడు ఆకుల పెల్లి కరుణాకర్ అనారోగ్య కారణంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉన్న విషయం తెలుసుకొని చైతన్య కళాబృందం అతనికి అండగా నిలబడింది. చైతన్య కళాబృందం అధ్యక్షులు వల్లందాస్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో 7000 రూపాయలు ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు కందిక సుధాకర్, ఇజ్జగిరి గణేష్, బరిగల వెంకన్న, గొలుసుల రంజిత్, దప్పు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా అన్నప్రసాదం

**సీఐ, మున్సిపల్ కమిషనర్**

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3 వ రోజు శాకాంబరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేక పూజల అనంతరం పరకాల సీఐ క్రాంతి కుమార్,మున్సిపల్



కమిషనర్ నర్సింహ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి,దేవునూరి మేఘనాథ్,నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్,కంచం రవి, నిఖిల్,సాయి,రాకేష్,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విష్ణు మొలకల వరలక్ష్మి



భద్రాచలం, నేటిధాత్రి :
అరుకు పార్లమెంట్ మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విష్ణు మొలకల వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాపునాడు రాష్ట్ర అధ్యక్షురాలు సుహాసిని కృష్ణ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. విష్ణు మొలకల వరలక్ష్మి డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గా ఉన్న విషయం విధితమే. భద్రాచలం రోటరీ క్లబ్ సభ్యురాలుగా ఆమె సామాజిక సేవలో పాల్గొంటున్నారు. వీరి నాన్నగారు డాక్టర్ పాలరాజు వేమూరు శాసనసభ్యులుగా, భద్రాచలం సంఘ సేవకులుగా అందరికీ సుపరిచితులే. విష్ణు మొలకల వరలక్ష్మి కాపునాడు అరకు పార్లమెంట్ అధ్యక్షురాలుగా నియమితులు కావటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు



ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి :
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి ఆట పాటలతో అడి పాడి బతుకమ్మను గౌరమ్మను గంగమ్మ తల్లికి ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసం సంజీవ్, మహిళా ఆద్యాపకురాల్లు అనూష, రజిత, కావ్య, వినీత, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# 36కు చేరిన మావోయిస్టుల మృతుల సంఖ్య



డెస్క్, నేటిధాత్రి : నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత ఏడుగురు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించగా.. అనధికారిక సమాచారం మేరకు.. క్రమేణా మృతుల సంఖ్య 14, 24, 30, 36.. ఇలా పెరుగుతూ వచ్చింది. ఎంతమంది చనిపోయారనే విషయాన్ని పోలీసులు ధ్రువీకరించకపోయినా.. మావోయిస్టు పార్టీ కాయ్-6కు చెందిన శ్రేణులే మృతి చెందినట్లు భావిస్తున్నారు.

# నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి



జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే భూ నిర్వాసితులకు హియరింగ్ సందర్భంగా శనివారం రోజున జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల భూ నిర్వాసితులు అందరూ జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు అందరూ జిల్లా కలెక్టర్ కి ఆర్బిటేషన్ 50 లక్షల పైన పెంచాలని కోరారు. అదేవిధంగా వివిధ గ్రామాలకు సంబంధించిన ఎక్కువ రేటుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న డాక్యుమెంట్స్ ను జిల్లా కలెక్టర్ కి అందజేశారు. జిల్లా కలెక్టర్ ఈ నెల 14 తర్వాత జైపూర్ మండల్ లోని నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించి గ్రామాలను విజిట్ చేస్తానని చెప్పారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మేము వ్యవసాయం ద్వారా మా కుటుంబాలకు పోషించుకుంటున్నామని వ్యవసాయమే మాకు జీవనాధారం అయినా కానీ భారత దేశ అభివృద్ధి కోసం మేము మా భూములను ఇస్తున్నాం దేశ అభివృద్ధిలో మేము రైతులుగా భాగ్యసాములాము అవుతున్నాం. కానీ నష్టపరిహారం విషయంలో రైతులకు అన్యాయం చేయొద్దని భారతదేశానికి అన్నం పెట్టే రైతుల నోట్లో మన్ను కొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ నష్టపరిహారం పెంచకపోతే జైపూర్ మండల భూ నిర్వాసితులం అందరం త్వరలో భవిష్యత్తు కార్య చరణ ప్రకటిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సుందిళ్ల మల్లేష్, తుమ్మినా పెల్లి రామారావు, కటుకురి రాంరెడ్డి, తోడుకునూరి కృష్ణ మూర్తి, శ్రీనివాస్ రెడ్డి,ఎల్కంటి చందుపట్ల జనార్ధన్ రెడ్డి, కోరకోప్పుల శ్రీనివాస్ గౌడ్, ఎల్కటురి తిరుపతి, ఇప్పలపల్లి బాపు, సుందిళ్ల తిరుపతి, గోదారి రాజయ్య, సిరిపురం నారాయణ, బొల్లంపెల్లి భూమయ్య, జాడి సమ్మయ్య, బోల్లవరం సత్యనారాయణ, బల్ల మొగిలి, వడ్లకొండ సతీష్ గౌడ్, బండారి సతీష్, ప్యాగ రాజపోషం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు ప్రామాణికం డిజిటల్ హెల్త్ కార్డ్

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము



మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :
రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలన్నింటికి ప్రామాణికంగా హెల్త్ డిజిటల్ కార్డులు వర్తిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము అన్నారు. ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డుల . ఎంతో మేలు చేస్తాయని, హెల్త్ డిజిటల్ ఫ్యామిలీ కార్డులకు కుటుంబ వివరాలు ప్రజల నుంచి సేకరించి పక్కాగా అధికారులు నమోదు చేస్తారు. పేద వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. కార్డుల జారీలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తారని. ఆధార్ కార్డు వలె ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డును ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ఇకనుంచి డిజిటల్ కార్డుల ద్వారానే రేషన్ కార్డు, పింఛన్, హెల్త్ కార్డు, ప్రభుత్వ పథకాలాన్ని ప్రామాణికం కానున్నాయని ఆయన స్పష్టం చేశారు. డిజిటల్ కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు స్పష్టంగా ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.

# నెల రోజులపాటు 30, 30ఎపోలీసు యాక్ట్ అమలు : ఎస్పీ

వనపర్తి, నేటిధాత్రి :
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు30, 30ఎ పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు లకు సహకరించాలని కోరారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులను సన్మానించిన నాయకులు



భూపాలపల్లి, నేటిధాత్రి :
కేటీకే 5 ఇంక్లైన్ గని ఆవరణంలో ఒడిశాలో జరిగిన సీఐఎల్ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో 52 కేజీ విభాగం లో వెండి పతకం గెలిచిన కుమారి కె. శ్రీలేఖ్య 76 కేజీ విభాగం లో కాంస్య పతకం గెలిచిన దువ్వ అనుషాకి ఏఐటియుసి గుర్తింపు సంఘం ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ భాష శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందా ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి మాట్లాడుతూ వీరు మరెన్నో సింగరేణి సంస్థకు బంగారు పథకాలు తీసుకురావాలని వారు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి రామన్న వై ప్రకాష్ యు కుమార్ స్వామి ఎస్ సత్తి బి రాజేందర్ టి రమేష్ సిహెచ్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకా జయంతి వేడుకలు



జైపూర్, నేటిధాత్రి:
మాజీ కేంద్రమంత్రి కాకా వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం కాకా జయంతి సందర్భంగా జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి,కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. దానితోపాటు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రిగా విధులు నిర్వర్తించి పేదవారి పక్షాన నిలబడ్డాడని కాక వెంకటస్వామిని కొనియాడారు. హైదరాబాదులో గుడిసెలు వేసుకున్న ఎంతోమంది పేదలకు స్థలాలు ఇప్పించి గుడిసెల వెంకటస్వామిగా పిలువబడ్డారని అంతేకాకుండా కార్మికులకు పింఛన్లలను ప్రవేశ పెట్టిన ఘనత కాకా వెంకటస్వామి కే దక్కుతుందని తెలిపారు. నిరంతరం ప్రజా సేవ కోసం పనిచేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఫయాజుద్దీన్,జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డి,సంపత్ రెడ్డి,ఆసంపల్లి శ్రీకాంత్,కల్కి రమేష్, బోండ్ల తిరుపతి రాజ్,కట్కూరి సత్యం, మంతెన లక్ష్మణ్, శీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాను భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వర్తింప చేయాలి



భూపాలపల్లి, నేటిధాత్రి :
హైడ్రాను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పాటు అన్ని మండల కేంద్రాలకు అన్ని గ్రామాలకు వర్తింప చేయాలి చెరువు సికం భూములను ఆక్రమించి అద్దాలమేడలు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు చట్టబద్ధత కల్పించి అన్నక్రాంతంగా ఆక్రమించుకున్న చెరువు సికం భూములను చెరువులను కాపాడాలని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్.. లిబరేషన్ పార్టీ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మరపెల్లి మల్లేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో చెరువు సికం భూములను ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకుని ఆ భూములను కాపాడాలని మండల కేంద్రాల్లో చెరువు శిఖరం భూములను ఆక్రమించుకొని అద్దాల మెడలు కట్టిన వారిపై చర్యలు తీసుకుని చెరువులను రక్షించాలని జిల్లా వ్యాప్తంగా చెరువు సికం భూములను రెవిన్యూ అధికారుల చేత సమగ్రంగా సర్వే నిర్వహించి చెరువులను కాపాడాలని అద్దాల మెడలో కట్టిన వాటిని కూల్చివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది నిరుపేదలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలనిరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం ఐసా విద్యార్థి సంగం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్ పోషాలు కనకం సుమన్ రాకేష్ పాల్గొన్నారు.

# ఘనంగా కాక వెంకటస్వామి జయంతి వేడుకలు



భూపాలపల్లి, నేటిధాత్రి :
వెంకటస్వామి నిస్వార్థంగా ప్రజా సేవకు అంకితమై తన రాజకీయ జీవితంలో ఎంతో మందికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాల య సమావేశపు హాలులో వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటస్వామి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ జి వెంకట స్వామి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహిం చుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వా మి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను నేటి తరాలకు అస్త్రశమని తెలిపారు.
స్వర్గీయ జి వెంకట స్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ శాఖల మంత్రిగా పని చేశారని, ప్రజలకు విశేష సేవలు అందించారని ఆయన త్యాగం, అంకితభావం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏఓ ఖాజా అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకా జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



జైపూర్, నేటిధాత్రి:
కాకా జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. భీమారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా కాక జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వెంకటస్వామి గతంలో ప్రజలకు చేసిన సేవలను బట్టి మండల కాంగ్రెస్ నాయకులు మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాక వెంకటస్వామి సింగరేణి కార్మికుల సంక్షేమం కొరకు పింఛను వ్యవస్థ ను తీసుకురావడం గొప్ప విషయమని, పేద ప్రజల కోసం పాటుపడిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కావాలని అకాంక్షించిన మహనీయుడు అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భీమారం మండల నాయకులు కొక్కుల నరేష్, బూనేని సుధాకర్,భోగే సమ్మయ్య, కోట రమేష్, సెగ్గం బాపు, జనగామ తిరుపతి, జంగిలి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు



భద్రాచలం, నేటిధాత్రి :
మాజీ కేంద్ర మంత్రి వర్యులు దళిత బిడ్డ అమరజీవి గౌరవనీయులు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ , దేగల శివ , దేగల వంశీ, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్విట్స్ పంచడం జరిగింది మరియు స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లోని రోగులకు బాలింతలకు రొట్టెలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎ వి రావు, జె పి పలువురు కాకా అభిమానులు పాల్గొనడం జరిగింది.

# డోర్నకల్ నియోజకవర్గ ప్రజలారా ఇక సెలవు, మిత్రమా సెలవిక..!!



మరిపెడ, నేటిధాత్రి :
కాంగ్రెస్ కండువా కప్పుకొని కలిసి.. రాజకీ యాల్లోకి వచ్చాం..!టిఆర్ఎస్ వెంట నడిచాం.., ప్రజల పక్షాన నిలిచాం.., డోర్నకల్ నియోజకవర్గ ప్రజల మనసు గెలిచాం.. కాలం కడు చిత్రమైనది కదా మిత్రమా...!! టిభుజం.. భుజం కలిపి నడిచిన మనమే భూమి బద్దలయినట్లుగా విడిపోయాం.. నేనో.. వైపు.., నువ్వో వైపు..! మన వెంటనే మనతోపాటు విడిపోయిన జనం..! దశాబ్దాల పాటు డోర్నకల్ నియోజకవర్గంలో తలపడ్డాం..! పోటీ పడి ఎన్నికల బరిలో నిలబడ్డాం. ప్రజలు కనిపిస్తే చాలు.., నవ యువకులుగా నాడు చూపిన ఉత్సహామే.. ఏడు పదుల వయసులోనూ మన.. ఇద్దరిలో ఇప్పటికీ తగ్గలేదు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీజెండా పట్టుకొని ఇద్దరం కలిసి పనిచే సాం..! నియోజకవర్గ ప్రజలంతా ఆశ్చర్యపో యేలా నా..గెలుపుకోసం ఇద్దరం కలిసి ఆడాం.. అనేక సభల్లో మాట్లాడాం.. రాజకీయపరిణామాల నేపద్యంలో అంతలోనే తిరిగి మాతృ సంస్థ అయిన కాంగ్రెస్‌లో నువ్వు చేరిపోయావు.. దేవుడు నాకు పదవులు.. హోదాలు ఇవ్వకున్నా మంచి ఆరోగ్యం మాత్రం ఇచ్చాడని ఎన్నోసార్లు చెప్పేవాడివి మిత్రమా.. అంతలోనే నీకు ఏమయ్యిం ది..నువ్వుతూ.. పురుషోత్తమాయగూడెం నుండి హైదరాబాద్ వెళ్లిన నువ్వు, వారంరోజుల్లోనే శవంగా.. మీ..గూడెం తోటకు...!! నువ్వు ప్రేమగా కట్టుకున్న ఏరువాక కు వస్తావని.. ఎవ్వరనుకుంటారు మిత్రమా..ఎప్పుడూ పరుగులు పెట్టే నదిలా.., వర్షాకాలంలో వరదలై పారే మీ..ఊరు పక్కన ఏరులా కనిపించే నువ్వు.. గాజు డబ్బాలో శవంలా కనిపించే సరికి ఒక్కసారిగా నా..గుండె లయ తప్పింది.. కళ్ళు కన్నీటి కాలువలయ్యాయి, నేను సాదించిన ప్రతి విజయంలో నీ.. పాత్ర ఉంది.., నీ.. లాంటి బలమైన శత్రువు ఉండడం వల్లే నిన్ను గెలవాలని మరింత బలంగా నేను పనిచేసాను..! అనుక్షణం ప్రజలమధ్యనే బ్రతికాను. రెడ్యానాయక్ గురించి చెప్పాల్సి వస్తే నీ.. గురించి, నరేష్ రెడ్డి గురించి చెప్పాల్సిన వస్తే నా.. గురించి, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం గురించి చెప్పాల్సి వస్తే మనిద్దరి గురించి చెప్పుకోకుండా ఏం..చరిత్ర ఉంటుంది మిత్రమా...మీ..ఆత్మకు శాంతి చేకూరాలని ఆ.. భగవంతున్ని ప్రార్థిస్తూ.. మిత్రమా.. సెలవికా...
మీ..మిత్రుడు డిఎస్ రెడ్యానాయక్. మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే డోర్నకల్ నియోజకవర్గం.

# బాలానగర్ సర్వే నెంబర్ 118/పిలో అక్రమాలు నిజమే

- 1.67 లక్షల టన్నుల మట్టిని అక్రమంగా తెచ్చిపోసారు.
- చెరువు నాలాను పూడ్చి దిశను మార్చేసారు.
- స్మశానాన్ని ధ్వంసం చేసారు
- నిగ్గు తేల్చిన నలుగురు అధికారుల కమిటీ నివేదిక.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి.
- అక్రమ అనుమతులిచ్చిన అధికారులపై చర్యలకు ఫిర్యాదు.
- ఎన్ఓసీ రద్దు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్.



మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :
జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 118/పిలో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనని, ఆ భూమిలో ఉన్న చెరువు కాల్వను పూడ్చి వేసి దాన్ని దారి మళ్లించడం, ఆ ప్రాంతంలో ఉన్న స్మశానాన్ని ధ్వంసం చేయడం నిజమేనని ఈ విషయంగా విచారణ చేసిన నలుగురు అధికారుల కమిటీ తేల్చిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.
ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ ఉదంతం పూర్వాపరాలిలా ఉన్నాయి. బాలానగర్ లోని సర్వే నెంబర్ 118/పి లో ఉన్న భూమిలో శ్రీ వారాహి ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ సంస్థ భారీ ఎత్తున మట్టిని బయటి ప్రాంతాల నుంచి తరలించి అక్కడున్న చెరువు కాల్వను పూడ్చి వేయడంతో పాటుగా, స్మశానాన్ని కూడా ధ్వంసం చేసిదంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ నలుగురు అధికారులతో ఒక విచారణ (ఫోర్ మెన్) కమిటీని నియమించింది. ఈ కమిటీలో మహబూబ్ నగర్ ఆర్డీఓ ఇ.నవీన్, ఇరిగేషన్ ఇఇ సీహెచ్ ఉదయ్ శంకర్, సర్వే లాండ్ రికార్డ్స్ ఏడి ఎస్.కృష్ణారావు, డిడి మైన్స్ కే.నరసింహారెడ్డి తదితర అధికారులు ఉన్నారు. ఈ నలుగురు అధికారుల కమిటీ ఈ వ్యవహారాన్ని నిగ్గు తేల్చడానికి మండల అధికారులతో కలిసి గత మే నెలలో బాలానగర్ సర్వే నెంబర్ 118/పి ని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించింది. అలాగే ఈ సర్వే నెంబర్ కు ఆనుకొని ఉన్న ఇతర సర్వే నెంబర్లకు చెందిన రైతులు, గ్రామస్తులను కూడా విచారించి వారి వాంగ్మూలాలను కూడా సేకరించింది. అధికారుల కమిటీ తన పరిశీలనలో తేలిన విషయాలను బట్టి అనిరుధ్ రెడ్డి సర్వే నెంబర్ 118/పి గురించి చేసిన ఆరోపణలు వాస్తవమేనని తేల్చింది. ఇటీవలే ఈ నలుగురు అధికారుల కమిటీ తన విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి సమర్పించిందని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ కమిటీ సమర్పించిన విచారణ నివేదిక ప్రకారంగా సర్వే నెంబర్ 118/పిలో బయటి ప్రాంతాల నుంచి భారీ ఎత్తున మట్టిని తీసుకొచ్చి పోసారని స్పష్టమైయిందని చెప్పారు. ఏకంగా 1 లక్షా 67 వేల 396 మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా బయటి ప్రాంతాల నుంచి అక్కడికి తీసుకొచ్చి పోసారని అధికారుల నివేదికలో తేల్చారని చెప్పారు. అలాగే అక్కడున్న ఇతర పట్టాదారులను అధికారుల కమిటీ విచారించినప్పుడు బాలానగర్ పెద్ద చెరువుకు వెళ్లే కాలువను మట్టితో పూడ్చివేసి దాని దిశను మార్చేసారని దీని ఫలితంగా నాలాలో ప్రవాహానికి అంతరాయం ఏర్పడి చుట్టుపక్కల ఉన్న పొలాలను జలమయం చేస్తూ పంటలను నాశనం చేసి రైతులకు నష్టం కలిగిస్తోందని అధికారుల విచారణలో తేలిందని తెలిపారు. అలాగే 2.20 ఎకరాల విస్తీర్ణంలో అక్కడ ఒక స్మశానం ఉండగా దాన్ని కూడా వారాహి సంస్థ ధ్వంసం చేసిందని అధికారుల కమిటీ విచారణ నివేదికలో తేలిందన్నారు. వారాహి సంస్థ గురించి తాను గతంలో చేసిన ఆరోపణలన్నీ వాస్తవాలని ఈ నలుగురు అధికారుల కమిటీ తేల్చిందని అనిరుధ్ రెడ్డి వివరించారు.

## అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి :

అయితే ఈ వ్యవహారంలో తప్పు చేసిన అధికారులు అందరిపై కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. సర్వే నెంబర్ 118/పి మధ్యలో కాలువ పోతుందనే విషయం తెలిసి కూడా ముడా అధికారులు దీనికి పర్మిషన్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారుల నుంచి దీనికి ఎన్ఓసీ ఎలా వచ్చిందని నిలదీసారు. ఈ భూమిలో అక్రమంగా మట్టి తెచ్చిపోసారని వారాహి సంస్థకు రూ.5.12 కోట్ల జరిమానాను అధికారులు విధించగా, గతంలో ఇక్కడున్న ఏడీ మైన్స్ తాను ఇక్కడి నుంచి జనగామకు బదిలీ కావడానికి ఒక్కరోజు ముందు అక్కడ ఉన్న మట్టిని అక్కడే తవ్వి పోసారని, అందుకే ఆ జరిమానాను వారాహి సంస్థ చెల్లించాల్సిన అవసరం లేదంటూ ఉత్తర్వులు ఇచ్చి వెళ్లిపోయారని గుర్తు చేసారు. ప్రస్తుతం అక్కడున్న మట్టి మొత్తం బయటి నుంచి అక్రమంగా తెచ్చిపోసారనే విషయాన్ని ఫోర్ మెన్ కమిటీ నిర్ధారించిన నేపథ్యంలో అప్పటి ఏడీ మైన్స్ పై కూడా చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. సర్వే నెంబర్ 118/పి లో ఉన్న భూమి అసైన్డ్ భూమి అని దీనికి అధికారులు ఎన్ఓసీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఈ అధికారులపై తాను చీఫ్ సెక్రటరీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. సర్వే నెంబర్ 118/పి భూమికి ఇచ్చిన ఎన్ఓసీని రద్దు చేయాలని, అక్కడ పూడ్చి వేసిన కాల్వను తిరిగి అక్కడే తవ్వించాలని, ధ్వంసం చేసిన స్మశాన భూమిని పరిరక్షించాలని శనివారం అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఒంటెల కాపరి

## సౌదీ ఎడారి నుంచి స్వదేశానికి చేరిన నిర్మల్ జిల్లా వాసి



**హైదరాబాద్, నేటిధాత్రి :**
కువైట్ - సౌదీ అరేబియా సరిహద్దు ల్లోని ఎడారిలో ఒంటెల కాపరిగా కష్టాలు అనుభవించిన నిర్మల్ జిల్లావాసి రాథోడ్ నాందేవ్ సీఎం ఏ. రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల రియాద్ నుంచి హైదరాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై



సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్న మనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికి పండ్ల, నంగి దేవేందర్ లతో పాటు గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్ తన కుటుంబ సభ్యులతో శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ అనే గిరిజనుడు ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజమాని హింసను తట్టుకోలేకపోతున్నాను, నిత్యం నరకం అనుభవిస్తున్నాను, ఎడారి నుంచి నన్ను రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది.

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు, అనిల్ ఈరవత్రి తో కలిసి కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని ఇండియన్ ఎంబసీలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయము చేసి నాందేవ్ ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) బృందం కృషి అభినందనీయం.

# డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

## ➤రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ➤అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని



తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.

# గాయత్రి మాతగా అమ్మవారికి అలంకరణ

**వరంగల్, నేటిధాత్రి:**
వరంగల్ మహా నగరంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలువైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కరీమాబాద్ ఉర్సు కుమ్మరి వాడలోని మచ్చ రాజు (దేవుడురాజు) ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. అనంతరం మచ్చ రాజు మాట్లాడుతు శనివారం అమ్మవారిని గాయత్రిమాతగా అలంకరించాం .అమ్మవారి సాధనలో మూడవ మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం. సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నగాయత్ర్యా: పరం మంత్రం నమాతుః పరదైవతం అని శాస్త్ర వచనం. సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి. గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. ఈ రోజు అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో పూజలు నిర్వర్తించడం జరిగింది. సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో ఆరాధించి రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లేలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసురీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదలికలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు



వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాధిపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని మచ్చ రాజు(దేవుడు రాజు)తెలిపారు.

# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

## ➤ఇప్పటికే వరుస ఎన్కౌవంటర్లలో 171 మంది హతం
## ➤ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

**ఖమ్మం,నేటిధాత్రి:**
దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్కౌంటర్తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్గఢ్లోని బస్తర్లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్లో మోహరిస్తున్నారు. బస్తర్లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్గఢ్లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్కౌంటర్లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్



ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు
ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్కౌంటర్లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# ఇసుక అక్రమ ఎర్రమట్టిదందా చేసేవారు ఎమ్మెల్యే పేరు వాడుకోవద్దు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య

**చిట్యాల, నేటిధాత్రి :**
ఇసుక ఎర్ర మట్టి అక్రమ దందా చేసే వారు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేరును వాడుకొని చెడ్డపేరు తేవోద్దని..అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అధికారులను కోరారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఇసుక మట్టిమాఫియా ముఠాగా ఏర్పడిన కొందరు వ్యక్తులు అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ..ఆయనకు చెడ్డ పేరు తేవడానికి కొందరు వ్యక్తులు కుట్రలు పన్నుతున్నారని దొడ్డి కిష్టయ్య మండిపడ్డారు. అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై ఉందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాగుల సమీపంలోని గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారని, రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ తతంగాన్నంతా ప్రజలు గమనించాలని, ఇసుక అక్రమ మట్టి రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులకు



ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా ఇసుక మరియు మట్టిమాఫియా ముఠాపై కన్నేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెబుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలి



**డెస్క్, నేటిధాత్రి :**
కోటపల్లి మండలంలో రోడ్లను అభివృద్ధి చేసి ప్రతి గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షులు మంత్రి రామయ్య, ఉపాధ్యక్షులు పెద్దింటి పున్నంచంద్, మండల ఇన్ ఛార్జ్ కాశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రోడ్లు సరిగా లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాలేని పరిస్థితి నెలకొందని, వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.

# మండల కేంద్రంలో కేవీపీఎస్ జెండా ఆవిష్కరించిన పోడేటి దయాకర్

**పర్వతగిరి, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కెవిపిఎస్ ఆధ్వర్యంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం పతాకాన్ని పర్వతగిరి మండల కేంద్రంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండు న ఆత్మగౌరవం, సమానత్వం, కులం నిర్మూలన, లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 2 నుండి 7 వరకు వారోత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. గడచిన 26 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు, దాడులు, దౌర్జన్యాలు, కులాంతర మతాంతర వివాహ దంపతులపై హత్యలు, దౌర్జన్యాలపై నిరం



తరం కెవిపిఎస్ పోరాడుతున్నదని, ప్రజలు ఉద్యమాలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన, గ్రామాల్లో దళితులకు రెండు ఎకరాల స్మశాన స్థలం కేటాయించడం, కరెంటు బిల్లు 200 యూనిట్లు ఉచిత కరెంటు సాధించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 1989 సాధించిందన్నారు. కులాంతర, మతాంతర వివాహ జంటలకు 10 లక్షల నగదు కెవిపిఎస్ సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్ మునిగే కుమార్ స్వామి, దుబ్బెర సురేందర్, సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానంలో బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య

**వరంగల్, నేటిధాత్రి, (న్యాయ విభాగం):-**
వరంగల్ జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాలు శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మహిళా న్యాయవాద జాయింట్ సెక్రెటరీ గోపిక రాణి, ఈసి మెంబెర్స్ మాలతి, శృతి ఆధ్వర్యంలో బతుకమ్మను మహిళా న్యాయవాద హాల్లో పేర్చి పూజలు చేసి, అనంతరం బతుకమ్మను కోర్టు ఆవరణలోకి తీసుక వచ్చి న్యాయవాదులు తమ ఆటా, పాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి హనుమకొండ పార్లమెంట్ సభ్యురాలు %ణతీ%. కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ బతుకమ్మ సంబరాలను ప్రారంభించి మహిళా న్యాయవాదులతో కలిసి బతుకమ్మను ఆడారు. ఇట్టి కార్యక్రమానికి వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి .జీవన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, సెక్రెటరీ ముదాసీర్ అహ్మద్, రమణ, సాంబశివరాజు , శంకరాచారి, రాజేందర్, హరి హర కుమార్,



విక్రమ్, అనిల్ కుమార్, అశోక్ మరియు ఇతర సభ్యులు హనుమకొండ వైస్ ప్రెసిడెంట్ పోషిణి రవీందర్, తండమల్ల శ్రీనివాస్, అచ్యుత్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ డి.జనార్ధన్ మరియు సీనియర్ న్యాయవాదులు విద్యాసాగర్ రెడ్డి,సంసాని సునీల్, డాయాన్ శ్రీనివాస్, కె.రమేష్, ఐజ్జిగిరి సురేష్, బోనాల అనిల్ సంజీవరెడ్డి, గంధం శివ, సుదీర్, ఐత ప్రసాద్ దయ్యాల సుధాకర్, నర్సింగరావు మరియు మహిళా న్యాయవాదులు శ్రీలత, లలిత కుమారి, రజినీ, శేషిరేక, సిరిమళ్ళ అరుణ, అనితా, రజత, ఇందిరా మరియు ఇతర మహిళా న్యాయవాదులు బతుకమ్మ సంబరాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహిళా న్యాయవాదులకు హనుమకొండ బార్ అసోసియేషన్ తరుపున బహుమతులను ప్రదానం చేశారు.

# రజక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడుగా శంకర్ ఎన్నిక



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
టేకుమట్ల మండలంలో రజక సంక్షేమ సంఘం. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా మాచర్ల ఓదెలు, అధ్యక్షులుగా చెలికాని శంకర్, ఉపాధ్యక్షులు జంగపెల్లి సమ్మయ్య ,రెడ్డి రాజుల రాజు ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, కోశాధికారి బోనగిరి తిరుపతి,సహాయ కార్యదర్శి నిమ్మల స్వామి, ముఖ్య సలహాదారులుగా,జంగపల్లి సారయ్య, బోనగిరి తిరుపతి, నడిగోటా రమేష్ ను ఎన్నుకోవడం జరిగినది.కార్యవర్గ సభ్యులు గా జంగపెల్లి సదయ్య, అంతనగిరి రమేష్, అంతనగిరి రాజకుమార్, నిమ్మల దేవేందర్ జంగపల్లి అనిల్, పొన్నం రవి చీకటి రాజు నస్పూర్ అనిల్ బీసీ ఎన్నికల సంక్షేమ అధికారి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సచివాలయం క్యాంటీన్లో మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యేలు

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ప్రజాపాలన అంటే ఎలా ఉంటుందో మాటలలో చెప్పడం కాదు చేతల్లో చూపిస్తూ, ప్రజల మధ్యనే నిత్యం ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, వారి సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించడమే కాదు వారితో కలిసి సాధారణ పౌరుల్లాగా శనివారం రోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం లో ఉన్న క్యాంటీన్ లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్ టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్ తో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి పనుల



నిమిత్తం శనివారం రోజు సచివాలయానికి వెళ్లిన ఎమ్మెల్యేలు మధ్యాహ్నం భోజనం సమయం కావడంతో సామన్యులతో కలిసి సచివాలయం క్యాంటీన్ లో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఈ సచివాలయానికి వివిధ పనుల పైన వచ్చిన ప్రజలు ఆశ్చర్యపోయారు. ప్రజాప్రతినిధులు అంటే ఇలాగే ఉండాలి అని సామాన్యులు లాగా ప్రజలతో కలిసి భోజనం చేయడం తో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్లో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్ మహా నగరంలో ఇక ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఇందుకోసం కాంగ్రెస్ సర్కార్ అండర్ గ్రౌండ్ టన్నెల్స్ను భారీ ఎత్తున నిర్మించేందుకు రెడీ అయ్యింది. ఐటీ కారిడార్లోని గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. అందుకే ఈ ప్రాంతాలకు కనెక్టివిటీగా ఉన్న కేబీఆర్ పార్కు దగ్గర అండర్ గ్రౌండ్లో భూగర్భ సొరంగ మార్గాల నిర్మాణాలకి ప్రభుత్వం సిద్ధమైంది.



# భయపడొద్దు.. మీకు నేనున్నా..

## ఫార్మా బాధితులకు ఎంపీ . డీకే.అరుణ భరోసా..





**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
కొడంగల్ నియోజకవర్గం లోని హకింపేటలో ఫార్మా బాధిత రైతుల పోరాట దీక్షలలో పాల్గొని సంఘీభావం తెలిపిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ . డీకే.అరుణమ్మ. దీక్షలో పాల్గొన్న 6 గ్రామాల ఫార్మా బాధిత రైతులు సుమారు 1400 ఎకరాలు నష్టపోతామంటున్న బాధిత రైతుల కుటుంబాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డీకే.అరుణ మాట్లడుతూ,ఫార్మా కంపెనీల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఫార్మా కంపెనీలు ఇక్కడే ఎందుకు పెట్టాలిని అన్నారు. ఫార్మా కంపెనీ కి మేము వ్యతిరేకం కాదని రేవంత్ సీఎం అయితే మేము బాగుపడతాం అనుకున్నా రైతులు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆశపడి ఓట్లేశరని అన్నారు, ఇప్పుడు ఆ రైతులు గోసలు పడుతున్నారని ఎమ్మెల్యే గా సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చీమ కుట్టకుండా చూసుకోవాలి, మీరు నాకు ఓట్లశారు కాబట్టే నేను ఇవాళ ఇక్కడకు వచ్చానని ఎంపీ డీకే. అరుణ అన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంత ఎమ్మెల్యే గా వీళ్లను పట్టించుకోవాలని, వాళ్ళ బాధలు వినాలి మీరు వేరే ప్రాంతం నుంచి వచ్చినా, మిమ్మల్ని ఈ ప్రాంత ప్రజలు గెలిపుంచారని, అ గురాచారం అయినా వీరిపై చూపెట్టాలని అన్నారు.నువ్వు సీఎం అయ్యావు అంటే ఆది కొడంగల్ ప్రజల చలువే అని మరోసారి గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని జన్మలు ఎత్తినా ఈ కొడంగల్ ప్రజల రుణం తీర్చుకోలేక పోతున్నారని, రైతులపై కక్ష సాధింపులకు పోకుండా వీళ్ళ బాధలు అర్థం చేసుకోవాలి సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఇప్పటికైనా ఫార్మా కంపెనీ ని దూర ప్రాంతాలకు తరలిస్తామని రైతులకు భరోసాను ఇవ్వాలని, రాజకీయంగా వినిపించడానికి మేము ఇక్కడకు రాలేదని ఈ ప్రాంత ఎంపిగా ప్రజల బాధలు వినేందుకు వచ్చానని ఆది నా బాధ్యత అని గుర్తు చేశారు.

**ఒక అక్క గా.. చెప్తున్నా..**
రేవంత్ రెడ్డి మీకు ఒక అక్కగా చెప్తున్నా
ఫార్మా కంపెనీ ఏర్పాటును ప్రెస్టేజియస్ గా తీసుకొని రైతులను వేదించొద్దని ఒకసారి భూమి పోయింది అంటే వీళ్ళు మళ్ళీ సరే కొనలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని చిన్నపాటి రైతులు వీళ్ళు, అభివృద్ధి పేరుతో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోనని,బాధిత రైతులకు నేను అండగా ఉంటానన్నారు.
1875 ఎకరాలు భూమిని సేకరిస్తాం అని చెప్తున్నారు.. ఇక్కడున్న అసలు భూములు లేకుంటే ఈ లెక్కలు ఎలా వచ్చాయో రేవంత్ సమాధానం చెప్పాలని, అక్రమ పాస్ బుక్స్ పై జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ విచారణ చేపట్టాలని, ఫార్మా కంపెనీ వస్తే ఈ ప్రాంత రైతుల పిల్లల జీవితాలు అంధకారం అవుతాయన్నారు. ఇక్కడి నుంచి ఫార్మా కంపెనీ వేరే ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.

## మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని వెంటనే తీసుకురావాలి

▶▶ చార్వాక ఎస్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త



**పరకాల నేటిధాత్రి:**
మంత్రాల పేరుతో చేతబడుల పేరుతో భౌతిక దాడులు చేసి హత్యలు జరుగుతున్నాయని వీటిని నిర్మూలించాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకురావాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నేషనల్ కోఆర్డినేటర్ చార్వాక అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియా లలో గురువారం రాత్రి ద్యాగల ముత్తవ్వ(45) కుటుంబం వ్యవ సాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఆమె మంత్రాలు చేసి చేత బడి చేయడంతోనే తాము తరచూ అనారోగ్యానికి గురవుతున్నామని నమ్మి ఆమె ఇంటికి సమీపంలో ఉంటున్న వారి బంధువులు అనుమానించి,గురువారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో ఒంటరిగా ఉన్న ఆమెపై దాడిచేసి తీవ్రంగా కొట్టి అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించారు.కుటుంబ సభ్యులు కాపాడేందుకు ప్రయత్నించగా ఆమె కొడుకు పైన కూడా దాడి చేశారు.ఆమె కొడుకు సంఘటనా స్థలం నుండి స్థానిక పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమెను ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందింది. శాస్త్ర పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో ఇప్పటికి మంత్రాలు చేస్తున్నారని చేతబడి చేస్తున్నారని భౌతికంగా దాడులు చేసి హత్యలు చేసే పరిస్థితి సమాజంలో ఉందన్నారు. విద్యార్థి దశ నుండే మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. విద్యార్థి దశలోనే ప్రశ్నించే తత్వాన్ని అలవరచడం ద్వారా విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి పట్టణాల్లో మరియు గ్రామాల్లో మూఢనమ్మకాల నిర్మూలన సభలు నిర్వహించి శాస్త్రీయ సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్,ఎస్ ఎస్ ఎఫ్ సభ్యులు సుజాత మరియు రాకేష్ పాల్గొన్నారు.

## 9న జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**హసన్ పర్తి, నేటిధాత్రి**
హసన్ పర్తి మండల కేంద్రంలో ఏమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాజారపు బిక్షపతి మాదిగ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బండారు సురేంద్ర మాదిగ హనుమ కొండ జిల్లా అధ్యక్షులు పాల్గొని ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్మానం తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్గనైజ్ తెచ్చి ఉద్యోగ నియామ కాలు చేస్తానని సి ఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో మొట్ట మొదటి ముఖ్య మంత్రిగా డీఎస్సీ నియామకాలను ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే నియామకాల నమోదు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 9 న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బండారు సురేందర్ మాదిగ పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ మండల కన్వీనర్ నందిపాక అరవింద్ మాదిగ మట్టెడ మహేందర్ మట్టెడ ప్రేమ్ రాజ్ మట్టెడ కోరనేల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డుకి మరమ్మత్తులు



**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని 17వ వార్డులో కటిక దుకాణాల నుండి పోచమ్మ గుడి వరకు గత కొంత కాలంగా రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారి చెడిపోయింది. శనివారం స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా 17వ వార్డు కౌన్సిలర్ మేకల దాసు చెడిపోయిన రోడ్డు మార్గాన ట్రాక్టర్ ద్వారా వెట్ మిక్స్ పోయిస్తూ తాత్కాలికంగా రహదారి మరమ్మత్తులను చేపట్టారు. భవిష్యత్తులో అధికారుల సహకారంతో పూర్తిస్థాయిలో నూతన రోడ్డు మార్గం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

## అధిక ధరలను నియంత్రించాలని సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో



**బెల్లంపల్లి, నేటిధాత్రి:**
బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణ కాంటా చౌరస్తాలో పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి సహా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి. అన్నారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులను ధరలను తగ్గించాలని నినాదాలు చేశారు. అనంతరం మీడియాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసరాల ధరలను తగ్గిస్తామని చెప్పిన నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చినా ధరలను నియంత్రించలేదని అన్నారు. దేశంలో ఉల్లి, వెల్లుల్లి కొరత లేకున్నా దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు భారీగా పెరగడానికి కారణమవుతున్నారని, అలాంటి దళారులు, బ్లాక్ మార్కెట్ దారులపై చర్యలు తీసుకోకుండా వారికి కొమ్ముగాస్తున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువును అక్రమంగా నిల్వలు చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిత్యవసర సరుకుల ధరలను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, లేని ఎడల ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బియ్యాల ఉపేందర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్. జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం, అక్క పెల్లి బాపు, లింగాల అమృత,ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోని, రత్నం ఐలయ్య, బొంకూరి రామచందర్, రత్నం రాజం, బొల్లం తిలక్ అంబేద్కర్, పుట్ట శీను, గుండా ప్రశాంత్, తిరుపతి, మారాలు, గోలేటి రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియామకాల కోసం సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించిన అధికారులు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల లో నిర్వహించిన డీఎస్సీ సెకండరీ గ్రేడ్ టీచర్ 1:3 ప్రకారంగా బోరు కవిత అనే మహిళ సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ పూర్తయినట్లు ఆఫీసర్స్
ఆర్. జనార్ధన్ జిహెచ్ఎం, ప్రకాష్ జిహెచ్ఎం, తెలిపారు..

## టెలికం బోర్డు అడ్వైజర్ కమిటీ మెంబర్గా ఆకుల రమేష్



**నిజాంపేట, నేటిధాత్రి:**
టెలికం బోర్డు అడ్వైజర్ కమిటీ మెంబర్ గా నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి చెందిన ఆకుల రమేష్ నియమించారు. ఈ మేరకు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీను కు తనకు సహ కరించి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనైన రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తను బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవిని అప్పగించడం సంతోషకరంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో చిమనమైన శ్రీనివాస్, వెలుముల సిద్ధ రాములు, చింతల శేఖర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులకు కంటి పరీక్షలు



**జమ్మికుంట, నేటిధాత్రి:**
జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో కంటి వైద్య పరీక్షల కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారి మరియు హుజురాబాద్ డిప్యూటీ %ణవీనూ% గార్ల ఆదేశాల మేరకు జమ్మికుంట మండల పరిధిలో గల ప్రతి గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కంటి పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాలలో నిర్వహించడం జరిగినది అని డాక్టర్ సంధ్యారాణి తెలిపినారు. పారిశుధ్య కార్మికులకు కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాట రాక్ట్ మరియు కంటి పొరల సమస్యలు ఉన్న వాళ్లకు ఆపరేషన్ కి రెఫర్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, పారామెడికల్ ఆప్తాల్ మిక్ ఆఫీసర్ జెలెందర్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, పంచాయతీ కార్యదర్శి రాము రాజశ్రీధర్ ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ రామక్రిష్ణ మరియు మణి, మల్లేశ్వరి ఆశాకార్యకర్తలు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా కాక వెంకటస్వామి జయంతి వేడుకలు




**గొల్లపల్లి, నేటిధాత్రి:**
మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) 95వ జయంతి గొల్లపల్లి మార్కెట్ యార్డ్ లో ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీమా సంతోష్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వెంకటస్వామి ఎంతో కృషి చేసారాని గుర్తు చేశారు. ఒక సామాన్య కార్యకర్త నుండి కేంద్ర మంత్రిగా ఎదిగి పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వెంకటస్వామి పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు కొక్కుల జలంధర్, నక్క రాజయ్య, చాడ సతయ్య, కట్ట లక్ష్మన్ రావు,మార్కెట్ కార్యదర్శి ఫైజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా కలిసిన మండల నూతన అధ్యక్షులురవీందర్



**చిట్యాల, నేటిధాత్రి:**
భూపాలపలి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ని శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసిన చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన అల్లం రవీందర్. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియ చేసి, మండలంలో అందరిని కలుపుకుని బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు నవీన్,మండల నాయకులు వీరాస్వామి, పిట్ట సురేష్, పెరుమాండ్ల రవీందర్ ,రమణ చారి,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి మండపం లో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్, నేటిధాత్రి:**
దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కాప్రా డివిజన్ నాయక్ నగర్ బంజారా బస్తి లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి శనివారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారికి పూజలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమం లో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,సీతారాం రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,ప్రసాద్ ,నాగరాజ్ ,విట్టల్ నాయక్ ,మల్ రెడ్డి ,పవన్ ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,సాయి యాదవ్ ,భూపాల్ రెడ్డి ,కిశోర్ ,రమాకాంత్ రెడ్డి ,సోమనాథ్ ,సంతోష్ చారి అవినాష్ బాబు మధుమతి నాయక్ ,శ్రీకాంత్ ,చందర్ నాయక్ పార్వతి నాయక్ మని బాయి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగిన కుటుంబం

**అమరావతి, నేటిధాత్రి:**
చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలంలో విషాదం చోటు చేసుకుంది. ఆర్థిక ఇబ్బందుల తో శుక్రవారం ఒకే కుటుంబానికి చెందిన నలుగురు పురుగుల మందు తాగారు. గమనించిన స్థానికులు వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తమిళనాడులోని ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శనివారం నాగరాజారెడ్డి, జయంతి దంపతులు మృతి చెందారు. కుమారుడు, కుమార్తె పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందజే స్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






## కుప్వారాలో ఎన్‌కౌంటర్ ఇద్దరు ఉగ్రవాదులు హతం

**జమ్మూ కశ్మీర్, నేటిధాత్రి:**
జమ్మూ కశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఉగ్రవాదులు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ఇద్దరు టెర్రరిస్ట్‌లు హతమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్ %-% పాకిస్థాన్ సరిహద్దుల్లో చొరబాటు ప్రయత్నాన్ని భద్రతా బలగాలు భగ్నం చేశాయి. గుగల్‌ధార్‌లో అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించిన బలగాలు.. ఆ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకన్నాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు భారత సైన్యం శనివారం వెల్లడించింది. ఎన్‌కౌంటర్ జోన్ నుంచి భారీగా ఆయుధాలు గుర్తించినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

## హెజ్బొల్లా కమ్యూనికేషన్ కమాండర్ హతం

♦ మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఉంటాయన్న ఇజ్రాయెల్

♦ లెబనాన్‌పై జరిపిన దాడుల్లో 37 మంది మృతి

**బీరుట్, నేటిధాత్రి:** హెజ్బొల్లా అధినేత నస్రల్లాను హతమార్చిన ఇజ్రాయెల్ ఇప్పుడు నస్రల్లా వారసుడిని లక్ష్యంగా చేసుకున్నది. శుక్రవారం ఉదయం లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలోని అంతర్జాతీయ విమానాశ్రయం బయట ఇజ్రాయెల్ దాడికి పాల్పడింది. హెజ్బొల్లా సీనియర్ నేత హషేమ్ సఫీద్దీన్ లక్ష్యంగా ఈ దాడి చేసినట్టు తెలుస్తున్నది. నస్రల్లా మరణం తర్వాత హెజ్బొల్లాకు సఫీద్దీన్ నాయకత్వం వహించనున్నట్టు భావిస్తున్నారు. కాగా, హెజ్బొల్లా కమ్యూనికేషన్ విభాగం కమాండర్ మహమ్మద్ రషీద్ సకాఫిని హతమార్చినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) శుక్రవారం ప్రకటించింది. లెబనాన్‌పై తాము జరిపిన దాడుల్లో 37 మంది మృతి చెందారని చెప్పింది.

### మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఉంటాయి: ఇజ్రాయెల్

హెజ్బొల్లాకు మరిన్ని ఊహించని ఘటనలు ఎదురవుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గలాంట్ పేర్కొన్నారు. 'హెజ్బొల్లాకు ఒకదాని తర్వాత ఒకటి తీవ్రమైన ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మేము నస్రల్లాను హతమార్చాం. మా ఆయుధాగారంలో మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. హెజ్బొల్లాకు మరిన్ని ఊహించని ఘటనలు జరగనున్నాయి. కొన్ని ఇప్పటికే చేపట్టాం, ఇంకొన్ని చేపట్టాల్సి ఉంది' అని గలాంట్ అన్నారు.

### హౌతీలపై అమెరికా, బ్రిటన్ దాడి

ఇరాన్ మద్దతున్న హౌతీలపై అమెరికా, బ్రిటన్ శుక్రవారం దాడులు చేశాయి. యెమెన్‌లో ఆయుధ వ్యవస్థలు, స్థావరాలు, ఆయుధ పరికరాలు నిల్వ చేసిన ప్రదేశాలు లక్ష్యంగా వైమానిక, నౌకా దాడులు జరిపినట్టు ఒక అధికారి ధ్రువీకరించారు. కాగా, తమ ప్రధాన పోర్టు సిటీ హొడియాడ ఎయిర్‌పోర్టు, ప్రధాన మిలటరీ బేస్ ఉన్న కతియాబ్ లక్ష్యంగా ఏడు దాడులు జరిగినట్టు హౌతీ తెలిపింది.

### టాయ్‌లెట్‌లో నిఘా పరికరం

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ సంచలన ఆరోపణలు చేశారు. తన బాత్ రూమ్‌లో నెతన్యాహూ ఒక నిఘా పరికరాన్ని వదిలిపెట్టి వెళ్లారని ఓ పుస్తకంలో ఆరోపించారు.

### ఇజ్రాయెల్ ఎక్కువకాలం ఉండదు: ఖమేనీ

తాజాగా ఇరాన్ చేసిన క్షిపణుల దాడిని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సమర్థించుకున్నారు. ఈ దాడులు న్యాయమైనవని పేర్కొన్నారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగుతుందని, హమాస్, హెజ్బొల్లాకు ఇజ్రాయెల్ తీవ్రమైన హాని తలపెట్టలేదని, యూదుల దేశం(ఇజ్రాయెల్) ఎక్కువ కాలం ఉండదని పేర్కొన్నారు.



## ఆఫ్రికా దేశంలో మారణహోమం

ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసో లో భయానక ఘటన వెలుగు చూసింది. బర్సాలోగో పట్టణంలో అల్‌ఖైదా ఇస్లామిక్ స్టేట్ అనుబంధ ఉగ్రసంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ మిలిటెంట్లు కిరాతకానికి పాల్పడ్డారు. గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని కాల్చిపారేశారు (600 ఆగస్టు 24న జరిగిన ఈ మారణహోమం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బైక్‌లపై వచ్చిన ఉగ్రవాదులు కనిపించిన వారిని పిట్టల్లా కాల్చి చంపేశారు. మృతుల్లో అత్యధికంగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ప్రాణ భయంతో ప్రజలు పరుగులు పెట్టినా వదిలిపెట్టలేదని.. వారిని వెంబడించి మరీ కాల్పులు జరిపినట్లు తెలిపింది. ఘటన తర్వాత మృతదేహాలను సేకరించేందుకు స్థానిక అధికారులకు మూడు రోజుల సమయం పట్టినట్లు సదరు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. తొలుత ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐరాస అంచనా వేసింది. కానీ, 600 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని సమాచారం. ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య 2015 నుంచి ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకూ 20 వేల మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.







## ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేయాలి

ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఇరు దేశాలు పరస్పరం మిస్సైళ్లు, బాంబుల వర్షం కురిపించుకుంటున్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు అలముకున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. నార్త్ కరోలినాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందనే అంశంపై ఇటీవలే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ను ఓ విలేకరి ప్రశ్నించగా.. ఆయన స్పందించలేదు. ఈ క్రమంలో బైడెన్ వైఖరిని ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతీకార దాడులను ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలతో మొదలు పెట్టాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తానికి అణ్వాయుధాలతోనే పెను ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ముందుగా ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయాలన్నారు. ఆ తర్వాత

## ఇండిగోలో సాంకేతిక లోపం.. విమాన సేవలపై ప్రభావం

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో లో సాంకేతిక సమస్య తలెత్తింది దీంతో దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం ఏర్పడింది. చెక్-ఇన్ ప్రక్రియలు నెమ్మదిగా సాగడంతో పాటు, టికెట్ బుకింగ్‌లలో సైతం సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో చెక్-ఇన్ కోసం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి తలెత్తింది. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ సమస్య ఉత్పన్నమైంది. ఎయిర్‌లైన్స్‌లో సాంకేతిక లోపంపై ఇండిగో స్పందించింది. తమ నెట్‌వర్క్‌లు అన్నింటిలోనూ తాత్కాలికంగా వ్యవస్థలు నెమ్మదించాయని తెలిపింది. దీని ప్రభావం వెబ్‌సైట్, బుకింగ్ సిస్టమ్‌పై పడిందని పేర్కొంది. చెక్-ఇన్‌లు ఆలస్యంగా జరుగుతున్నట్లు తెలిపింది. దీంతో రద్దీ పెరిగే అవకాశం ఉందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించేందుకు తమ ఎయిర్‌పోర్ట్ బృందం కృషి చేస్తోందని వెల్లడించింది. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఇండిగో స్పష్టం చేసింది. ఈ మేరకు కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసింది. మరోవైపు ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న సమస్య నేపథ్యంలో తమకు కలిగిన అసౌకర్యాన్ని పలువురు కస్టమర్ల సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారు. ఈ మేరకు ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు.




## ఆన్‌లైన్ బెట్టింగ్‌తో అప్పులపాలు రైతు కుటుంబం ఆత్మహత్య



**నిజామాబాద్, నేటిధాత్రి:** ఆన్‌లైన్ బెట్టింగ్.. ఓ రైతు కుటుంబాన్ని నిండా ముంచింది. చివరకు పొలం అమ్ముకోవాల్సి వచ్చింది. అప్పులపాలై ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన హరీశ్.. రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డ హరీశ్.. దాదాపు రూ. 20 లక్షలు పోగొట్టుకున్నాడు. దీంతో కుటుంబాన్ని పోషించేందుకు అప్పులు చేయాల్సి వచ్చింది. అప్పులు కూడా అధికం అవడంతో.. ఉన్న పొలాన్ని కూడా అమ్మేశాడు. అయినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు హరీశ్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరీశ్.. తన తల్లిదండ్రులకు ఉరేసి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులను సురేశ్, హేమలతగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తటారు.

## నేడు హర్యానా అసెంబ్లీ ఎన్నికలు

▸▸ హ్యాట్రిక్‌పై బీజేపీ కన్ను

▸▸ బ్రేక్ వేయాలని కాంగ్రెస్ యత్నం

చండీగఢ్, నేటిధాత్రి:
శాసనసభ స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి శనివారం ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 1,031 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. చాలా స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య ముఖాముఖి పోరు నెలకొంది. హ్యాట్రిక్ విజయంపై బీజేపీ కన్నేయగా, దశాబ్దం తర్వాత అధికారాన్ని చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. ఆప్, ఐఎన్ఎల్‌డీ-బీఎస్పీ, జేజేపీ-అజాద్ సమాజ్ పార్టీ తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీకిరెబెల్స్ బెడద కూడా ఉంది. సీఎం నాయబ్ సింగ్ సైనీ, శాసనసభలో విపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా, అభయ్ సింగ్ చౌతాలా, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, తదితర ప్రముఖులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు ఈ నెల 8న జరగనుంది.








# వస్తా.. వస్తానులే

గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వం'. శ్రీను వైట్ల దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని మూడో గీతం 'వస్తానులే..' శుక్రవారం విడుదలైంది. చేతన్ భరద్వాజ్ స్వరపరచిన ఈ గీతాన్ని వెంగి రచించారు. కపిల్ కపిలన్ ఆలపించారు. ఈ రొమాంటిక్ గీతంలో నాయకానాయికలు గోపీచంద్, కావ్యా థాపర్‌ల కెమిస్ట్రీ ఆకట్టుకుంది. విజువల్స్ బాగున్నాయి. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్ అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, గోపీచంద్ పాత్ర మునుపెన్నడూ చూడని విధంగా కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, సంగీతం: చేతన్ భరద్వాజ్, నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి, దర్శకత్వం: శ్రీను వైట్ల.



# 'దేవర 2' షూటింగ్ ఎప్పుడో చెప్పేసిన ఎన్టీఆర్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మూవీ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న తారక్ తాజాగా దేవర పార్ట్ 2కి సంబంధించి అప్‌డేట్ ఇచ్చాడు.దేవర 2 ఎప్పుడు వస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దేవర 2 ఇంకా బాగుంటుంది. ఫస్ట్ పార్ట్ షూటింగ్ సమయంలోనే సెకండ్ పార్ట్‌కి సంబంధించిన షూట్‌ని కొంతవరకు కంప్లీట్ చేశాం. ఇది ఇంకా బాగా రావడానికి.. అలాగే ప్రేక్షకులకు నచ్చేలా చేయడానికి కొంత సమయం తీసుకోవాలి అనుకుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన స్టోరీ కూడా రెడీ అయ్యింది. అయితే ఈ సినిమా కోసం కొరటాల శివ చాలా కష్టపడ్డాడు. అందుకే కొన్నిరోజుల పాటు విశ్రాంతి తీసుకోమని.. అలాగే నీకు నచ్చిన ప్రాంతానికి వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. అతడు రాగానే పార్ట్ 2కి సంబంధించిన పనులను ప్రారంభిస్తాం అంటూ తారక్ చెప్పుకోచ్చాడు.

# దళపతి 69 ప్రారంభం



తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ 69వ చిత్రం శుక్రవారం చెన్నైలో ఘనంగా ప్రారంభమైంది. రాజకీయ రంగ ప్రవేశం నేపథ్యంలో తన కెరీర్‌లో ఇదే ఆఖరి చిత్రమని విజయ్ గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. కేవీయన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయిక. పాన్ ఇండియా స్థాయిలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. శనివారం నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. వచ్చే ఏడాది అక్టోబర్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. బాబీ డియోల్, గౌతమ్ మీనన్, ప్రియమణి, ప్రకాష్‌రాజ్, మమిత బైజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సత్యన్‌సూర్యన్, సంగీతం: అనిరుధ్ రవిచందర్.

# హీరోయిన్ తాప్సీ ఆ హీరోల గురించి ఏమన్నారో తెలుసా?







తెలుగు సినీ పరిశ్రమకు నార్త్ నుండి వచ్చిన కథానాయికల్లో తాప్సీ ఒకరు. ఝుమ్మందినాథంతో తెలుగు సినిమాల్లో ఎంట్రీ ఇచ్చిన ఈ అందాలభామ తొలిచిత్రంతోనే కుర్రకారును అలరించింది. ఆ తరువాత అనతికాలంలోనే టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. అయితే ప్రస్తుతం తెలుగు సినిమాలను తగ్గించిన తాప్సీ ఇప్పుడు బాలీవుడ్‌లో బిజీ కథానాయికగా గా మారింది. అయితే తెలుగులో సినిమాలు తగ్గించిన ఈమె ఒకప్పుడు తెలుగులో క్రేజీ హీరోలందరితోనూ జతకట్టింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ప్రభాస్‌తో మిస్టర్ పర్‌ఫెక్ట్ చిత్రంలో నటించాను. ఆయన అందగాడు. నా ఎత్తుకు నేను ఆయనకు జోడిగా బాగా సరిపోయాను అని అందరూ అన్నారు. ప్రభాస్ చాలా జోవియల్‌గా వుండేవాడు. కలివిడి తత్వం ఎక్కువ. అయితే నేను మొదట్లో మిస్టర్ పర్‌ఫెక్ట్ చిత్రంలో నటించడానికి సంకోంచించాను. ఎందుకంటే ఆ తరువాత అన్ని రెండో హీరోయిన్ పాత్రలే వస్తాయని అనుకున్నాను. కానీ కథ నచ్చి ఆ సినిమాలో నటించాను. ఆ సినిమా సాధించిన విజయంతో నాకు మంచి పేరు వచ్చింది' అని తెలిపారు. రవితేజ గురించి ఆమె మాట్లాడుతూ రవితేజ అంటే అసలు సిసలు ఎనర్జీ ఎలా వుంటుందో చూడొచ్చు. ఆయనతో షూటింగ్ అంటే మనకు కూడా హుషారు వస్తుంది. అందుకే మాస్ ప్రేక్షకులను రవితేజని బాగా ఇష్టపడతారు. నేను రవితేజతో కలిసి వీర చిత్రంలో నటించాను. ఆ సినిమా సెట్‌లో మార్నింగ్ నుంచి ఈవెనింగ్ వరకు అదే హుషారు. ఆయన్ని చూస్తుంటే మనకు ఎనర్జీ వచ్చిన ఫీలింగ్ కలుగుతుంది' అంటూ చెప్పుకొచ్చారు తాప్సీ. ప్రస్తుతం పలు బాలీవుడ్ ప్రాజెక్టులతో బిజీగా వున్న తాప్సీ పన్ను త్వరలోనే తెలుగులో రూపొందనున్న ఆనందో బ్రహ్మ సీక్వెల్‌తో పాటు మరో క్రేజీ హీరో చిత్రంలో నటించడానికి అంగీకరించినట్లుగా తెలిసింది.

# దక్షిణాదిలో హీరోయిన్లపై వివక్ష

## సినిమా ఫెయిల్ అయితే ఇంక అంతే

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుద్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయ మవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



# అల్లు అర్జున్ తొలిసినిమా ఆగిపోయింది తెలుసా?

'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా, ప్రపంచవ్యాప్తంగా పాపులారిటిని సంపాదించుకున్నారు హీరో అల్లు అర్జున్. ప్రస్తుతం పుష్ప-2 చిత్రంలో నటిస్తున్నాడు ఈ ఐకాన్ స్టార్. సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రంలో పుష్పరాజ్‌గా మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. డిసెంబరు 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా వుండగా సాధారణంగా అందరూ అల్లు అర్జున్ హీరోగా నటించిన తొలిచిత్రం గంగోత్రి అనుకుంటారు. అయితే గంగోత్రి కంటే ముందు అల్లు అర్జున్ ఓ సినిమా ఆగిపోయిందట. ఇటీవల ఆ విశేషాలను అల్లు అర్జున్ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నాడు ఆయన మాట్లాడుతూ ' యానిమేటర్‌గా స్థిరపడదామని కెనడాకు వెళ్లడానికి రెడీ అయిన తరుణంలో ఓ సినిమాలో నటిస్తే జీవితాంతం మెమెరబుల్‌గా వుంటుంది కదా అనిపించింది. తెలిసిన స్నేహితుల ద్వారా అవకాశం కూడా వచ్చింది. మూడు నెలల్లో ఆ సినిమా పూర్తిచేసి కెనడా వెళ్లిపోవచ్చని డిసైడ్ అయ్యాను. కానీ ఏవో అనివార్య కారణాల వల్ల ఆ సినిమా మొదలుకాకముందే ఆగిపోయింది. తొలిసినిమా అలా ఆగిపోవడం బాధ కలిగింది. అప్పటి నుంచి సినిమాల మీద శ్రద్ధ పెట్టాను. యానిమేటర్‌గా అయితే ఆ రంగంలో రాణించాలంటే ఎక్కువ టైమ్ పడుతుంది. నాకున్న నటవారసత్వంను వదిలి యానిమేటర్‌గా ఎందుకు వెళ్లాలి అనుకున్నాను. అది సరియైన నిర్ణయం కాదనిపించింది. ముందు ఓ సినిమాలో ప్రయత్నిద్దాం.సక్సెస్ కాకపోతే అప్పుడు ఆలోచిద్దాం అనుకున్నాను. ఇదే విషయాన్ని నాన్నకు చెప్పాను. ఆ తరువాత ముంబైలో కిశోర్ నమిత్‌కుమార్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో శిక్షణ పొందాను. కోర్సు పూర్తవగానే గంగోత్రిలో అవకాశం వచ్చింది' అని చెప్పుకొచ్చారు

# ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులు!



యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఆదిత్య చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతోన్న ఈ భారీ యాక్షన్ ఎంటైర్టైనర్‌కు శివరావెల్ దర్శకుడు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది. అలియాభట్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో శార్వారి కీలక పాత్ర పోషిస్తున్నది. అలియా, శార్వారీ ఇందులో సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారని, స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం దర్శకుడు శివ్ రావెల్ ప్రతిభకు అద్దం పడుతుందని మేకర్స్ చెబుతున్నారు. స్టన్నింగ్ విజువల్స్, ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులతో అద్భుతంగా 'ఆల్ఫా' ఉంబోతున్నదని మేకర్స్ పేర్కొన్నారు.



# ఆరోగ్య ధాత్రి

## బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్ధాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్ధాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హాలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

**ఓ పాఠకురాలు**

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ౖ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయిలు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ౖ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ౖ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

## ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం.. సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ౖ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ౖ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ౖ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో





సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!





ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

### జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

### బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

### గుండె ఆరోగ్యం..

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# "చేనేత సొమ్ములో "... చేతి వాటం"..ఎపిసోడ్-3




## మా మేడమ్ చెప్పిందే వేదం... చేసిందే శాసనం !?

## టెస్కోలో అవినీతిని నాన్చుతారా..!తేల్చుతారా?




### మా మేడమ్‌ను ప్రశ్నించే లెవలా?
### కేటీఆర్ చేసిన సవాలుకు స్పందన లేదా?
### సీనియర్ ఐఏఎస్‌ల మీద టెస్కో ఉద్యోగుల బూతు పురాణం?





## రేవంత్" పై కేటీఆర్ సవాల్ విసిరినా శాఖలో చలనం లేదు



## •టెస్కోలో కమిషనర్ కు ఎదురు లేదు! మంత్రి తుమ్మల మాటకు విలువ లేదు!?

### •ప్రజా ప్రభుత్వంలో ఎవరి మాటకు విలువ ఉన్నట్టు•ఐఏఎస్ అధికారులను కూడా తిట్టేంత ధైర్యం ఎందుకొచ్చింది?

- ▶▶మా మేడమ్ మళ్ళీ వచ్చినందుకు కొండంత బలం వచ్చిందని ఐఏఎస్‌లను తిడుతున్నదెవరు?
- ▶▶వాళ్లో అధికారులా? మా మేడమ్ ముందు ఎందుకూ పనికిరారు?
- ▶▶ఐఎఎస్‌లు జయేష్ రంజన్, అలుగు వర్షిణిల మీద నోరు పారేసుకుంటున్న ఉద్యోగులు?
- ▶▶రాయకూడని బాషలో తిట్టిపోస్తున్నారు?
- ▶▶ఎంక్వౌరీ పేరుతో లేనిపోని అపోహలు సృష్టించారు?
- ▶▶మా మేడమ్‌తో పెట్టుకుంటే ఎక్కడుంటారో ఆ అధికారికి ఇప్పటికే అర్థమైవుంటుంది?
- ▶▶టెస్కోలో అంతా సవ్యంగానే జరిగింది? అపోహలన్నీ అల్లిన కట్టుకథలే! ఇదీ ఇప్పటి టెస్కో కమీషనర్ అనుచర ఉద్యోగుల మాట!
- ▶▶మరి కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ చెబుతున్న మాటలు అవాస్తవమా?
- ▶▶మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఎందుకు ఏర్పాటు చేసినట్లు?
- ▶▶టెస్కోలో అవినీతి గురించి మంత్రి మాట్లాడిందెందుకు?
- ▶▶బాధ్యత కలిగిన మంత్రి తుమ్మల మాటలు అబద్దాలని ఉద్యోగులు తేల్చేస్తున్నారా?
- ▶▶అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాటలకు విలువ లేదా?
- ▶▶నిండు సభలో టెస్కో అవినీతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిజం కాదా?
- ▶▶అవినీతి జరిగిందన్న తర్వాత కూడా లెక్కలు తేలకుండా బకాయిలు ఎలా చెల్లించారు?
- ▶▶గతంలో సరుకు రవాణా చేసిన ముగ్గురికి మూడు కోట్లు ఎందుకు చెల్లించారు?
- ▶▶కొత్త వారికి 20 శాతం మాత్రమే చెల్లింపులే చేశారు.
- ▶▶తప్పులు దొర్లిన ఆరోపణలున్న ట్రాన్స్‌పోర్ట్ లకు పూర్తి బిల్లులు ఇచ్చేశారు.
- ▶▶కళావతికి నాలుగు నెలల జీతం ఇవ్వకుండా వేధిస్తున్నారు!
- ▶▶జీతం కోసం నా దగ్గరకు రావొద్దని సాక్షాత్తు కమీషనరే కళావతికి చెబుతున్నారు.
- ▶▶ఎవడు ట్రాన్స్‌ఫర్ చేశాడో వాడినడుక్కో అంటున్నారు?
- ▶▶నేటిధాత్రి పత్రికపై ఉద్యోగుల చిందులు! ▶▶మా మేడమ్ తలుచుకుంటే ఏదైనా చేస్తారు?
- ▶▶ఇప్పటికైనా రాతలు మానుకుంటే మంచిది! లేకుంటే అంతు చూస్తామని ఉద్యోగుల ముందు పేలుతున్న కమీషనర్ అనుచరులు!
- ▶▶ప్రభుత్వమే మాది...మమ్మల్ని కదిలించేవారు లేరు?
- ▶▶"సిఎం రేవంత్ రెడ్డే" సైలెంట్‌గా వున్నారు?
- ▶▶"నేటిధాత్రి" ఒక లెక్కనా? అంటూ హూంకరింపులు!

హైదరాబాద్,నేటిధాత్రి: టెస్కోలో కొన్నేళ్లుగా పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు అనేక ఆరోపణలున్నాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికూడా పలుసార్లు ప్రస్తావించారు. తాము అదికారంలోకి వచ్చిన తర్వాత సంగతి తేల్చుతామన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపాదడపా ఈ విషయాన్ని గుర్తు చేస్తూనే వున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా నిండు అసెంబ్లీలో టెస్కోలో జరిగినదాన్ని బైటకు తీస్తామన్నారు. కొత్త ప్రభుత్వం కొలువైన తర్వాత చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయంపై దృష్టిసారించారు. మీడియా ముఖంగా అనేక అంశాలు వెల్లడించారు. పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న సంగతి కూడా చెప్పారు. టెస్కోలో అనేక బోగస్ సహాకార సంఘాలు న్నాయన్నారు. దారి మళ్లిన నిదులను గుర్తించామన్నారు. అవినీతి చేసిన వారిని బాధ్యులను చేస్తామన్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ నాయకుల చేసిన ఆరోపణలపై కేటీఆర్ స్పందించి సవాలు విసిరాడు. గతంలో పనిచేసిన కార్యదర్శి ఇప్పుడు కూడా వున్నారని చెప్పుకొచ్చారు. మరి ప్రభుత్వం కదిలింది లేదు. టెస్కోలో అవినీతి చేసిన వారి మీద చర్యలు తీసుకున్నది లేదు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత మారిన కమీషనర్ ఎందుకు బదిలీ అయినట్లు? మళ్లీ పాత కమీషనరే ఎందుకు వచ్చినట్లు? అంటే చేనేత, జౌళిశాఖకు సంబంధించిన కార్యదర్శి మంత్రి తుమ్మలకన్నా పవర్ ఫుల్ అన్నది చెప్పడానికేనా? టెస్కోలో జరిగిన అవినీతిని వెలికితీస్తామని మంత్రి ప్రకటించిన తర్వాతే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. దాంతో టెస్కోలో కమీషనర్‌కు ఎదురులేదు. మంత్రి మాటకు విలువ లేదన్న మాటలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ మాటకన్నా, మంత్రి తుమ్మల ఆదేశాలకన్నా కమీషనరే మాటే చెల్లుబాటౌతుందన్న వాదనలకు బలం చేకూరుతున్నాయి. టెస్కోలో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న వారి పాలనలోనే పాత అధికారులకే పెత్తనం అప్పగిస్తే ఇక అవినీతి ఎలా తేలుతుంది? ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన కీలక వ్యాఖ్యల్లో ఇప్పటికీ పాత వాసనలున్న అధికారులున్నారని అన్నారు. వాళ్లే ప్రతిపక్షాలకు సమాచారం చేరవేస్తున్నారని చెప్పారు. ఇక జిల్లా ల్లో గత ప్రభుత్వ నాయకుల కనుసన్నల్లో పనిచేసిన అదికారులను పక్కన పెడుతున్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా అదే జరిగింది. తాజాగా పెద్దఎత్తున పోలీసుశాఖలో కూడా సిఐ, ఎస్సైలను దూరం పెట్టింది. అలాంటిది టెస్కో విషయంలో మాత్రం ఎందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా వ్యవహరిస్తోంది. అసలు టెస్కోలో అవినీతి జరిగిందా? లేదా? అన్నది ప్రభుత్వం తేల్చాల్సిన అసవరం వుంది. ఇక్కడ చేనేత కార్మికులు కూడా అనేక అంశాలను లేవనెత్తుతున్నారు. ప్రస్తుతం వున్న కమీషనర్ స్థానంలో మరొకరు వుంటే ప్రభుత్వం ఇలాగే వ్యవహరించేదా? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అసలు ప్రజా ప్రభుత్వంలో ఎవరికి మాటకు విలుందన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. అసలు టెస్కోలో అవినీతి అన్నది రాజకీయంగా వాడుకోవడం కోసమేనా? ఇలాగే నాన్చుతారా? లేక తేలుస్తారా అన్న ప్రశ్నలకు ప్రభుత్వమే సమాదానం చెప్పాలి. ఇది లా వుంటే ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మారిన కమీషనర్ శైలాజా రామయ్య తిరిగి రావడంతో స్థానం చలనం పొందిన అధికారులంతా వచ్చి చేరారు. కమీషనర్ శైలజా రామయ్య ఛార్జ్ తీసుకున్న మరసటి రోజే టెస్కో కేంద్ర కేంద్ర కార్యాలయం నుంచి స్థాన చలనం పొందిన వాళ్లందా వచ్చి, కమీషనర్‌కు ఎదురులేదు, తిరుగులేదు. అంటూ కొత్త బాష్యాలు చెబుతున్నారు. అంతే కాదు టెస్కోలో మా కమీషనర్ చెప్పిందే వేదం.. చేసిందే శాసనం అన్నట్లు కొంత మంది ఉద్యోగులు ఏకంగా సీనియర్ ఐఏఎస్‌లైన జయేష్‌రంజన్, అలుగు వర్షిణిలపై తిట్ల దండకాలు వల్లిస్తున్నట్లు సమాచారం. అసలు వాళ్లు ఎలా ఐఏఎస్‌లు అయ్యారంటూ హేళన చేస్తున్నారని తెలుస్తోంది. మా మేడమ్ ముందు ఆ ఐఎఎస్‌లు ఎందుకు పనికి రారంటూ కూడా వ్యాఖ్యానిస్తున్నట్లు ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. మా మేడంతో పెట్టుకుంటే ఎక్కడ పనిచేస్తున్నవాళ్లు ఎక్కడికి వెళ్లారో చూస్తున్నారుగా...అంటే ఇతర ఉద్యోగుల ముందు ఐఎఎస్ అలుగు వర్షిణి గురించి మాట్లాడుతున్నారట. ఇక సీనియర్ ఐఏఎస్ జయేష్ రంజన్ రాసిన లెటర్లను చిత్తుకాగితాలతో పోల్చుతూ తమ మేడమ్ దేవత, ఆమె కాళ్లు కడిగి నెత్తిన పోసుకోవాలని అంటున్నారట. అసలు మీడియా రాయలేని బాషలో ఇద్దరు ఐఎఎస్‌లతోపాటు, విజిలెన్స్‌కు సహకరించిన ఇతర ఉద్యోగులను తిట్టిపోస్తున్నారు. వారిని వేధిస్తున్నారని సమాచారం. గతంలో విజిలెన్స్‌కు సహకరించి కళావతి అనే ఉద్యోగికి నాలుగు నెలలుగా జీతాలు ఆపారు. గత కమీషనర్ ఆదేశాలకన్నా, ఒత్తిడి మేరకే రిపోర్టు ఇవ్వడం జరిగిందన్న మాటను రాసిస్తూ లెటర్ ఇవ్వాలని హెచ్చిరిస్తున్నారు. పైగా కళావతి తన జీతం కోసం కమీషనర్‌ను ఎన్ని సార్లు కలిసినా తనను కలవొద్దని చెప్పాను కదా? అంటే ముఖం మీదే చెప్పేసి వెళ్లిపోతున్నారట. అంతే కాకుండా కళావతిని బదిలీ చేసిన వారి దగ్గర నుంచే జీతం తీసుకొమ్మంటూ టిస్కోలోని ఓ ఉద్యోగి కళావతికి తేల్చి చెబుతున్నారట. అసలు టెస్కోలో ఎలాంటి పొరపాట్లు జరగలేదు? అదంతా అపోహలు. అల్లినకట్టుకథలు అంటూ టెస్కోలో ఉద్యోగ సంఘ నాయకుడు అంటూ, ప్రభుత్వమే మా చేతుల్లో వుంది. మా మేడం తల్చుకుంటే ఏదైనా చేస్తారంటూ విజిలెన్స్‌కు సహకరించిన ఉద్యోగుల మీద కారాలు మిరియాలు నూరుతున్నారట. టెస్కోలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నది లక్ష డాటర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. ఓ వైపు టెస్కోలో గత కొన్నేళ్లుగా జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎంక్వౌరీ ఇంకా పూర్తి కానేలేదు. కాని కమీషనర్ శైలజా రామయ్య, గతంలో సరుకు రవాణా చేసిన ట్రాన్స్‌పోర్టులకు సుమారు మూడు కంపనీలకు మూడు కోట్ల రూపాయలు చెల్లించారు. తర్వాత టెండర్ల ద్వారా వచ్చిన కొత్త ట్రాన్స్‌పోర్టు కంపనీలకు బిల్లులు మాత్రం 20 శాతమే విడుదల చేశారు. అంటే గతంలో కమీషనర్‌కు అనుకూలంగా పనిచేసిన ట్రాన్స్‌పోర్టులకు బిల్లులు ఆపాలన్నది విజిలెన్స్ ఎంక్వౌరీ ఆదేశాలు. కాని ఆ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వారికి బిల్లులు చెల్లించారు. ఇదెలా సాధ్యమనేది ప్రభుత్వమే చెప్పాలి. అసలు టెస్కోలో అవినీతే జరగలేదన్నప్పుడు ఆ విజిలెన్స్ ఎంక్వౌరీని రద్దు చేయండి? అక్కడ అవినీతే జరగలేదని తేల్చేసెయ్యండి? మంత్రి తుమ్మలకు సమాచారం లోపం వల్ల అవినీతి జరిగిందని చెప్పాల్సివచ్చిందని చెప్పగలరా? సుమారు 40 సంవత్సరాల సుధీర్ఘ అనుభవంతోపాటు, మంత్రిగా ముప్పై ఏళ్లపాటు పరిపాలన మీద అనుభవం వున్న మంత్రి తుమ్మల మాటలను వెనక్కి తీసుకునేలా ఒత్తిడి ఏమైనా పనిచేస్తుందా? తెలియాల్సివుంది. బాధ్యత కలిగిన సీనియర్ మంత్రి మాటలు తప్పని ఉద్యోగులు చెప్పదల్చుకున్నారా? మా ముందు ప్రభుత్వమే దిగదుడుపు అని హేళన చేస్తున్నారా? అసలు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలకే విలువ లేకుంటే, ఎలా? తన మాటే జీవో అని గతంలో చెన్నారెడ్డి తర్వాత చెప్పిన రేవంత్ రెడ్డి మాటలకు విలువ లేదా? ఆయన మాటలు జీవో లు కాదని అంటున్నారా? టెస్కోలో అవినీతి ఆరోపణలున్నా బిల్లులు ఎలా చెల్లిస్తున్నారో మంత్రికి సమాచారం వుందా? లేదా? ఇదిలా వుంటే టెస్కో మీద వరుస కథనాలు రాస్తున్న నేటి ధాత్రి మీద కొందరు ఉద్యోగులు చిందులు తొక్కుతున్నారట. మా మేడం తల్చుకుంటే ఏదైనా చేస్తారని బెదిరిస్తున్నారని తెలిసింది. ఇప్పటికైనా నేటి దాత్రి రాతలు మానుకోకపోతే పర్యవసనాలు తీవ్రంగా వుంటాయంటున్నారట. టెస్కోలో ఎలాంటి అవకతవకలు జరగలేదని ప్రభుత్వం ప్రకటిస్తే నేటిదాత్రి ఎందుకు రాస్తుంది? సాక్ష్యాత్తు కాంగ్రెస్ నాయకులే ఈ విషయాలను పదే పదే గుర్తుచేస్తుంటే నేటిధాత్రి రాయకుండా ఎందుకు వుంటుంది? ఇక్కడ ఉద్యోగులే సుప్రిం అన్నట్లుగా సాగుతోంది వ్యవహారం. ప్రభుత్వమే మాది. మమ్మల్ని కదిలించేవారు లేరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సైలెంటుగా వున్నారు. నేటిధాత్రికి ఏమౌసరం అంటూ హూంకరిస్తున్నారని సమాచారం. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మేలుకొంటుందా? నిద్ర నటిస్తుందా? అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకుంటుందా? వార్తలు రాయమే తప్పని చెబుతుందో చూడాలి.

### అక్రమార్కుల బెదిరింపులకు నేటిధాత్రి భయపడదు.. ఇదిగో ఆధారాలు... ఇంకా ఎన్ని ఆధారాలు కావాలో చెప్పండి

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999